కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 03, సెప్టెంబర్ 2026 16 పేజీలు





16లో

అవినీతి బట్టబయలు..

జమ్మికుంట మున్సిపాలిటీ ఉద్యోగి విధుల నుండి టర్మినేట్..

8మందికి 32లక్షల రూపాయల రికవరీకి నోటీసులు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రభుత్వ పరంగా పనిచేసే ఉద్యోగులు ఏళ్ల తరబడి ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి ఒకే చోట 10-20 ఏళ్లుగా ఉద్యోగాలు నిర్వహిస్తుండడంతో వారికి హద్దు.. అదుపులేకుండా ఇష్టారాజ్యంగా జమ్మికుంట పట్టణాన్ని వారి గుప్పిట్లో పెట్టుకుని కోట్లాది రూపాయల నిధులు కొల్లగొట్టారని చాలా కాలం నుండి పట్టణ ప్రజలు గొంతెత్తి అరుస్తున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. పాపం పండింది..



మిల్లర్ల బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలి

నెల రోజుల్లో మొత్తం రికవరీ చేయాలి

రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు

డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపునకు కలెక్టర్ ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వానికి బకాయి పడిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ధాన్యం విలువను పూర్తిస్థాయిలో రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్లలో జాప్యం చేయకుండా రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. డిఫాల్ట్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించి, వాటి వివరాలను సేకరించి, ప్రభుత్వ బకాయిల వసూళ్ల ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం..

అద్దె చెల్లించకుండా ఖాళీ ఎలా చేస్తారంటూ యజమాని నిలదీత.. బకాయిలు చెల్లించిన తర్వాతే భవనం ఖాళీ చేయాలని డిమాండ్.. కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్తత

వేములవాడ ప్రభాతవార్త: అద్దె బకాయిలు చెల్లించకుండానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఖాళీ చేసి మరోచోటికి తరలించేందుకు అధికారులు ప్రయత్నించడంపై భవన యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాయి ఇవ్వకుండా వేరే చోటికి ఎలా వెళ్తారంటూ అధికారులను నిలదీశారు. తనకు రావాల్సిన అద్దె, విద్యుత్ బిల్లులు పూర్తిగా చెల్లించిన తర్వాతే భవనాన్ని ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తూ చివరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేశారు.



2లో

యథేచ్ఛగా మట్టి దందా



బోయిన్‌పల్లి, ప్రభాతవార్త: రాత్రి వేళల్లో యంత్రాల శబ్దం.. టిప్పర్ల రాకపోకలు.. అర్ధరాత్రి దాటినా ఆగని మట్టి తరలింపు.. ఇలా బోయిన్‌పల్లి మండలం లోని వరదవెల్లి గ్రామంలో ఉపకాలువ మట్టి అక్రమ రవాణాపై ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. రైల్వే పనుల కోసం మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకున్నామని చెబుతూ.. అనుమతులకు మించి మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తు న్నారు. గ్రామంలోని వైకుంఠధామం సమీపంలో ఉన్న ఉపకాలువ నుంచి రాత్రివేళల్లో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యంగా వెంచర్లు, భవన నిర్మాణాలకు మట్టిని తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

వరదవెల్లిలో ఉపకాలువ మట్టికి అక్రమ రవాణా ఆరోపణలు

రైల్వే పనుల పేరుతో అనుమతులు..

రాత్రివేళల్లో అదనంగా తరలిస్తున్నారని స్థానికుల ఆరోపణ

వెంచర్లు, భవన నిర్మాణాలకు తరలింపు..

పట్టించుకోని అధికారులు?

2లో

మిల్లర్ల చేతివాటం.. బకాయిలకు ఎసరు!

సిరిసిల్లలో గుట్టుచప్పుడు కాకుండా యంత్రాల తరలింపు యత్నం

ప్రభుత్వానికి రూ.1.26 కోట్లు బకాయి.. రెండు లారీల్లో సామగ్రి లోడ్

సమాచారం అందుకున్న అధికారుల మెరుపు దాడి.. మిల్లు సీజ్

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త: ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల నుంచి తప్పించుకునేందుకు ఓ రైస్‌మిల్లు యాజమాన్యం యంత్ర సామగ్రిని గుట్టుచప్పుడు కాకుండా తరలించేందుకు యత్నించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలకలం రేపింది. సిరిసిల్ల పట్టణ పరిధిలోని మహేశ్వరి రైస్‌మిల్లు నుంచి విలువైన యంత్రాలను రెండు లారీల్లో లోడ్ చేసి తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. విషయం బయటకు రావడంతో అధికారులు అప్రమత్తమై మిల్లును సీజ్ చేశారు.



2లో

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం..

అద్దె చెల్లించకుండా ఖాళీ ఎలా చేస్తారంటూ యజమాని నిలదీత

బకాయిలు చెల్లించిన తర్వాతే భవనం ఖాళీ చేయాలని డిమాండ్..

కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్తత

వేములవాడ ప్రభాతవార్త: అద్దె బకాయిలు చెల్లించకుండానే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఖాళీ చేసి మరోచోటికి తరలించేందుకు అధికారులు ప్రయత్నించడంపై భవన యజమాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కిరాయి ఇవ్వకుండా వేరే చోటికి ఎలా వెళ్తారంటూ అధికారులను నిలదీశారు. తనకు రావాల్సిన అద్దె, విద్యుత్ బిల్లులు పూర్తిగా చెల్లించిన తర్వాతే భవనాన్ని ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తూ చివరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేశారు. దీంతో కార్యాలయంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వేములవాడ పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కొంతకాలంగా అద్దె భవనంలో కొనసాగుతోంది. కార్యాలయానికి అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహిస్తున్నారు. అయితే ప్రస్తుతం కార్యాలయాన్ని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నూతన భవనంలోకి తరలించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పాత కార్యాలయంలోని సామగ్రిని సర్దడం, తరలించేందుకు ఏర్పాట్లు చేయడం ప్రారంభించారు.

అద్దె బకాయిలపై యజమాని ఆగ్రహం

కార్యాలయాన్ని ఖాళీ చేసి సామగ్రిని తరలిస్తున్న విషయం తెలుసుకున్న భవన యజమాని అక్కడికి చేరుకున్నారు. తనకు రావాల్సిన అద్దె బకాయిలు చెల్లించకుండా కార్యాలయాన్ని ఖాళీ చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇంతకాలం ప్రభుత్వ కార్యాలయానికి భవనాన్ని అద్దెకు ఇచ్చి సహకరించామని, ఇప్పుడు బకాయిలు చెల్లించకుండా భవనం ఖాళీ చేస్తే తాము నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సుమారు రూ.60 వేల అద్దె బకాయి ఉందని, అదేవిధంగా దాదాపు రూ.2 లక్షల వరకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సి ఉందని యజమాని పేర్కొన్నారు. ఈ మొత్తాలను చెల్లించిన తర్వాతే భవనాన్ని ఖాళీ చేయాలని స్పష్టం చేశారు. బకాయిలు చెల్లించకుండా కార్యాలయం నుంచి ఒక్క వస్తువును కూడా బయటకు తరలించనివ్వబోనని తేల్చి చెప్పారు.

కార్యాలయానికి తాళం

తన డిమాండ్‌పై అధికారులు వెంటనే స్పందించకపోవడంతో భవన యజమాని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేశారు. కార్యాలయానికి తాళం వేయడంతో అక్కడి సిబ్బంది, అధికారులు కొంతసేపు ఇబ్బందులకు గురయ్యారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు కూడా పరిస్థితిని గమనిస్తూ అక్కడే నిలిచారు. అద్దె చెల్లించకుండా కార్యాలయాన్ని ఖాళీ చేసి వెళ్లడం ఎలా అంటూ యజమాని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే తాళం తొలగిస్తానని చెప్పినట్లు తెలిసింది.

అధికారుల నచ్చజెప్పే ప్రయత్నం

పరిస్థితి తీవ్రతను గమనించిన సబ్ రిజిస్ట్రార్ అధికారులు భవన యజమానితో చర్చలు జరిపారు. బకాయిల చెల్లింపుపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కార్యాలయాన్ని నూతన భవనంలోకి తరలించాల్సిన పరిస్థితి ఉందని, బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని వివరించినట్లు సమాచారం. అయితే యజమాని మాత్రం బకాయిలు చెల్లించే విషయంలో స్పష్టత వచ్చే వరకు తాను వెనక్కి తగ్గేది లేదని పట్టుబట్టారు. దీంతో కొంతసేపు కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణం కనిపించింది.

ప్రభుత్వ కార్యాలయాల అద్దె బకాయిలపై చర్చ

ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నప్పుడు అద్దె, విద్యుత్ బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగకపోతే ఇలాంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఒకవైపు కార్యాలయాలను నూతన భవనాల్లోకి తరలిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతుండగా, మరోవైపు పాత భవనాలకు సంబంధించిన అద్దె బకాయిలు వివాదంగా మారడం చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన అద్దె, విద్యుత్ బకాయిల వ్యవహారం ఎలా పరిష్కారమవుతుంది కార్యాలయాన్ని ఎప్పుడు పూర్తిస్థాయిలో కొత్త భవనానికి తరలిస్తారన్నది ఆసక్తిగా మారింది. అధికారుల హామీతో వివాదం సద్దుమణిగినప్పటికీ, బకాయిల చెల్లింపుపై స్పష్టత రావాల్సి ఉంది.



మిల్లర్ల చేతివాటం.. బకాయిలకు ఎసరు!

సిరిసిల్లలో గుట్టుచప్పుడు కాకుండా యంత్రాల తరలింపు యత్నం

ప్రభుత్వానికి రూ.1.26 కోట్ల బకాయి.. రెండు లారీల్లో సామగ్రి లోడ్

సమాచారం అందుకున్న అధికారుల మెరుపు దాడి.. మిల్లు సీజ్

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త: ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల నుంచి తప్పించుకునేందుకు ఓ రైస్‌మిల్లు యాజమాన్యం యంత్ర సామగ్రిని గుట్టుచప్పుడు కాకుండా తరలించేందుకు యత్నించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలకలం రేపింది. సిరిసిల్ల పట్టణ పరిధిలోని మహేశ్వరి రైస్‌మిల్లు నుంచి విలువైన యంత్రాలను రెండు లారీల్లో లోడ్ చేసి తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. విషయం బయటకు రావడంతో అధికారులు అప్రమత్తమై మిల్లును సీజ్ చేశారు.

రూ.1.26 కోట్ల బకాయి

అధికారిక లెక్కల ప్రకారం మహేశ్వరి రైస్‌మిల్లుపై ప్రభుత్వానికి సుమారు రూ.1.26 కోట్ల బకాయి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా.. మిల్లులోని యంత్ర సామగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేయడం చర్చనీయాంశంగా మారింది. యంత్రాలను తరలిస్తే ప్రభుత్వ బకాయిల వసూళ్లకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

మీడియా రాకతో వెలుగులోకి..

మిల్లులో యంత్రాలను లారీల్లోకి తరలిస్తున్న విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకోవడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సమాచారం అధికారులకు చేరడంతో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అప్పటికే యంత్ర సామగ్రిలో కొంత భాగాన్ని లారీల్లోకి ఎక్కించినట్లు సమాచారం.

అధికారుల మెరుపు దాడి

జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డీఎస్ఓ) బుజ్జిబాబు సిబ్బందితో కలిసి మిల్లు వద్దకు చేరుకుని యంత్రాల తరలింపును అడ్డుకున్నారు. అనంతరం మిల్లును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. యంత్రాల తరలింపు వెనుక ఉద్దేశం, బకాయిల పరిస్థితి తదితర అంశాలపై విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

జిల్లాలో ఇంకెంతమంది?

మహేశ్వరి రైస్‌మిల్లు ఘటనతో జిల్లాలోని ఇతర బకాయిదారుల వ్యవహారంపైనా చర్చ మొదలైంది. టెండర్ ప్యాడ్ కింద పలువురు మిల్లర్ల వద్ద ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు పేరుకుపోయినట్లు సమాచారం. అయితే ఈ బకాయిల రికవరీకి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే దానిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ముకు భద్రత కల్పించాల్సిన యంత్రాంగం ముందస్తుగా నిఘా పెట్టకపోవడం వల్లే యంత్రాల తరలింపు వరకు పరిస్థితి వచ్చిందా? అన్న చర్చ కూడా జరుగుతోంది.

డిఫాల్టర్లపై నిఘా ఉందా?

ఒక మిల్లు నుంచి యంత్రాలను తరలించే ప్రయత్నం వెలుగులోకి రావడంతో.. ఇదే తరహాలో మరికొందరు డిఫాల్టర్లు కూడా మిల్లుల నుంచి యంత్ర సామగ్రిని తరలిస్తే పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి బకాయి ఉన్న మిల్లుల జాబితాను సిద్ధం చేసి.. వారి ఆస్తులు, యంత్ర సామగ్రిపై ముందస్తు నిఘా పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

బకాయిల వసూళ్లపై చర్యలెప్పుడు?

కోట్లాది రూపాయల బకాయిలు ఉంటే వాటిని రాబట్టేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? డిఫాల్టర్లపై రెవెన్యూ రికవరీ చర్యలు చేపట్టారా? ప్రభుత్వ బకాయిలకు సరిపడా ఆస్తులను గుర్తించారా? అనే ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మహేశ్వరి మిల్లు సీజ్‌తోనే చర్యలు పరిమితమవుతాయా.. లేక జిల్లాలో ప్రభుత్వానికి బకాయిలు ఉన్న మిల్లర్లందరిపై కఠిన చర్యలు తీసుకుంటారా అన్నది వేచి చూడాలి. ప్రభుత్వానికి రావాల్సిన ప్రజాధనం.. బకాయిదారుల చేతుల్లోనే మిగిలిపోతుందా? లేక యంత్రాంగం పకడ్బందీ చర్యలతో సొమ్మును రాబడుతుందా? సిరిసిల్లలో వెలుగుచూసిన ఈ ఘటన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా మిల్లర్ల బకాయిల వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చింది.



మిల్లర్ల బకాయిల వసూళ్లు

వేగవంతం చేయాలి

నెల రోజుల్లో మొత్తం రికవరీ చేయాలి

రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు

డిఫాల్ట్ మిల్లర్ల ఆస్తుల గుర్తింపునకు కలెక్టర్ ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 2 (ప్రభాతవార్త): ప్రభుత్వానికి బకాయి పడిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి ధాన్యం విలువను పూర్తిస్థాయిలో రికవరీ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్లలో జాప్యం చేయకుండా రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. డిఫాల్ట్ మిల్లర్లకు సంబంధించిన ఆస్తులను గుర్తించి, వాటి వివరాలను సేకరించి, ప్రభుత్వ బకాయిల వసూళ్ల ప్రక్రియను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

మిల్లర్ల వారీగా వివరాలు సేకరించాలి

జిల్లాలో డిఫాల్ట్‌గా ఉన్న రైస్ మిల్లర్ల వివరాలను మిల్లుల వారీగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం విలువ, బకాయి మొత్తం, ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై సమగ్ర వివరాలను సిద్ధం చేయాలన్నారు. బకాయిలకు సంబంధించి ఎలాంటి సందేహాలు, వివాదాలకు తావులేకుండా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తుది బకాయి మొత్తాన్ని నిర్ధారించాలని సూచించారు.

ఆస్తుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి

డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు చెందిన భూములు, భవనాలు, ఇతర ఆస్తుల వివరాలను పూర్తిస్థాయిలో గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత రికార్డులను పరిశీలించి ఆస్తులపై హక్కులు, వివరాలను నిర్ధారించాలన్నారు. ఇందుకోసం రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సదరు మిల్లర్ల ఆస్తుల వివరాలను సేకరించి బకాయిల రికవరీకి అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు సమన్వయం

బకాయిల వసూళ్ల ప్రక్రియలో తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు కీలకంగా వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిల్లర్ల ఆస్తుల వివరాల గుర్తింపు, రికార్డుల పరిశీలన, ఆస్తుల స్థితిగతుల నిర్ధారణ తదితర అంశాల్లో పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రతి డిఫాల్ట్ మిల్లర్‌కు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

చట్ట ప్రకారం చర్యలు

ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేసేందుకు రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చేపట్టాల్సిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. బకాయిలు చెల్లించేందుకు అవకాశం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం చేస్తున్న మిల్లర్ల విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన సొమ్ము రికవరీ అయ్యే వరకు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

నెల రోజుల్లో లక్ష్యం పూర్తి చేయాలి

డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వ్యవధిలో మొత్తం బకాయి మొత్తాన్ని వీలైనంత మేరకు పూర్తిగా రికవరీ చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులో చర్యలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయి అధికారులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

జాప్యం చేస్తే సహించేది లేదు

బకాయిల వసూళ్ల విషయంలో అధికారుల నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన ధాన్యం విలువను పూర్తిస్థాయిలో రికవరీ చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతి దశలో చేపట్టిన చర్యలను నమోదు చేసుకుంటూ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. అవసరమైన చోట ఇతర శాఖల అధికారుల సహకారం తీసుకుని ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాపం పండిన పాలనకు.. 1000 రోజులు నిండాయి

ప్రజలు గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయి.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హారెత్తిన హుజురాబాద్.. ఆశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.. పోలీసు బలగాల మోహరింపు..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:





అధికార దాహంతో ఆనాడు ఎన్నికలకు ముందు ఆచారణకు అమోదయోగ్యంకానీ తప్పుడు వాగ్దానాలతో 420 హామీలు ఇచ్చి ఆరు పథకాలు ప్రవేశపెట్టి 100రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, 1000 రోజులైన హామీలు అమలు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ పాలనకు.. పాపం పండిందని.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు గద్దె దింపే రోజులు దగ్గర పడ్డాయని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కాంగ్రెస్ పాలనపై బుధవారం స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద అశేశంగా తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి నిప్పులు చెరిగారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిరామారావు రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో దగపడ్డ తెలంగాణపై నల్లబ్యాడ్జీలతో నియోజకవర్గ కేంద్రాలలో నిరసనలు చేపట్టాలని ఇచ్చిన పిలుపుకు స్పందించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వారం రోజులు ముందుగానే తనదైన శైలిలో ఐదు మండలాల నుండి పార్టీ శ్రేణులను, ప్రజలను హుజురాబాద్ రప్పించడంలో సఫలీకృతమయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో ముద్రించిన 420 ఫీట్ల అతిపొడవైన ప్లెక్సీతో బిఆర్ఎస్ పార్టీ నేతలు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు జెండాలు చేతపట్టుకుని ఎన్నికల గ్యారెంటీ కాంగ్రెస్ బాకీ కార్డులను చేతపట్టుకుని నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం చుట్టూ తెలంగాణ రాష్ట్ర చిత్రపటం ఆకారంలో మానవహారంగా నిల్చోని పార్టీ శ్రేణులు నినాదాలు చేస్తుండగా, పార్టీ ముఖ్య నేతలు రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జిల్లా కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గందె రాధిక శ్రీనివాస్, తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య పార్టీ నేతలతో కలిసి నడిరోడ్డుపై నేలపై బైఠాయించి ఉద్రేకంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పార్టీ ఇచ్చిన హామీలను ఎండకడుతూ నినాదాలు చేయడంతో పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదించిన నినాదాలు రాష్ట్ర రాజధానికి వినిపించేలా అంబేద్కర్ చౌక్ హోరెత్తిపోయింది. ఈ సందర్భంగా అశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను, ప్రజలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గారెడీ మాటలతో 1000 రోజుల్లో గతితప్పిన ప్రజాపాలనతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా దగా చేసారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. మహిళలకు 2500 పెన్షన్, వృద్దులకు 4000 రూపాయల పెన్షన్, దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థినీలకు స్కూటీ, కాలేజి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, రైతు భరోసా, వరి పంటకు 500 బోనస్, రైతు కూలీలకు ఉపాధి హామీ కింద 12000 రూపాయల హామీ, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యాభరోసా కింద 5లక్షలు, ఆటో కార్మికులకు యేట 12వేలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రజాపాలన.. అంత మోసం.. మోసం.. దగా.. దగాతో రాష్ట్రం పది సంవత్సరాలకు వెనక్కిపోయిందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.

రేవంత్ రెడ్డి పాలనపై... ప్రజల్లో ఎండకడుతాం..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క వర్గం ప్రజల కూడా ఆనందంగా లేరని, ఏ ఒక్క ప్రాంతం కూడా అభివృద్ది చెందలేదని బాగుపడ్డవారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సొదరులు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆయన అనుచరులు మాత్రమే ఈ రాష్ట్రంలో బాగుపడ్డారని మిగతా వారంత బతికి చెడ్డవారేనని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం చేసే తప్పిదాలను ప్రజాస్వామ్య బద్దంగా ప్రశ్నిస్తే..? తప్పుడు కేసులు పెట్టడం.. నోటిసులు జారీ చేయడం, పోలీసు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని అడుగడుగున అనిచివేయడం ముఖ్యమంత్రి కక్ష సాదింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో పాటు ఆరు సంక్షేమ పథకాల హామీలను హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకం రెండోవ విడుత నిధులు బేషరతుగా విడుదల చేయాలని, సిఎం కేసిఆర్ హయాంలో ఇక్కడ విలేకరులకు ఇచ్చిన నివేశస్థలాలు వారికే దక్కేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

తొలిసారి.. ప్రశాంతంగా నిరసనలు..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఎక్కడ ప్రజాస్వామ్యబద్దంగా ఏ కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర రాజదానిలో చేపట్టిన అక్కడ "ఫైర్ బ్రాండ్‌గా" ముద్రపడ్డ పాడి కౌశిక్‌రెడ్డి దర్శనమిస్తాడని ముందస్తుగానే పోలీసు వర్గాలతో పాటు రాజకీయ వర్గాలు అంచనాలు వేస్తూంటాయి. హుజురాబాద్ చరిత్రలో ప్రజాస్వామ్యబద్దంగా ఏనాడు ఏ నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఎక్కడో ఒక చోట పోలీసులకు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన అనుచరులతో తోపులాటలు.. వాగ్వాదాలు.. లాక్కొనిపోవటాలు.. ఎన్నో జరిగాయి. ఈ సారి ఎదైన జరుగవచ్చన్న ముందస్తుగా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ఎసిపితో పాటు ఏడు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్లు, సబ్ ఇన్స్ పెక్టర్లు, పోలీసు సిబ్బంది, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బలగాలను మోహరించారు. సౌమ్యంగా, శాంతియుతంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తన ప్రసంగంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌లలో నెలవారిగా ఇవ్వవల్సిన స్టేషనరీ ఖర్చులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లించాలని పోలీస్ శాఖలో పనిచేస్తున్న కింది నుండి పై స్థాయి వరకు పిఆర్సీని ప్రకటించి, అమలు చేయాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దీనితో పోలీసులు ఫిదా అయిపోయారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాల బాలకిషన్‌రావు, పోల్నేని సత్యనారయణ రావు, నాయినేని తీరుపతి రావు, ముసిపట్ల తిరుపతి రెడ్డి, సరిగోమ్ముల వెంకటేష్, రాం స్వరణ్ రెడ్డి, పేరాల సంపత్ రావు, తక్కల్లపల్లి సత్యనారయణ రావు, లడిగే లక్ష్మణ్‌రావు, మారపెల్లి నవీన్ కుమార్, ఎర్రబెల్లి సంపత్‌రావు, బాల్సాని కుమారస్వామి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పోల్సాని రామారావు, ఇరుముల్ల సురేందర్ రెడ్డి, తాటికొండ పుల్లాచారి, కట్కూరి మల్లారెడ్డి, అనుముల్ల సురేందర్ రెడ్డి, పంజాల సదానందం, దొడ్డె మమత, పోల్సాని మనోహర్‌రావు, కనపర్తి లింగారావు, తోట లక్ష్మణ్, వర్దినేని రవీందర్ రావు, తాళ్లపెల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, కసిరెడ్డి లావణ్య, ఆకినపల్లి శీరిష, సుశీల, మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్), పొనగంటి రాము, దయ్యాల శ్రీనివాస్‌లతో పాటు వేలాది మంది పాల్గొన్నారు.

శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలి

సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రాణాలు రక్షి ంచే వృత్తిలో ఉన్న నర్సుకు కార్యాలయంలోనే భద్రత లేకపోవడం విచారకరమని సమతా సైనిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. తుక్కుగూడ ప్రాంతంలోని ప్రైమ్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో నర్సుగా సేవలందిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన శిరీష మరణంపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శిరీష మరణంపై వస్తున్న అనుమానాల నేపథ్యంలో పోలీసులు దీనిపై లోతుగా దర్యాప్తు చేసి అసలు నిజాలు బయటపెట్టాలని ఆయన కోరారు. విచారణలో నిందితులు ఎవరైనా తేలితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కేసును ఎక్కడా నీరుగార్చకుండా నిజాయితీగా, నిష్పక్షపాతంగా విచారించాలని సూచించారు. అందరికీ ప్రాణభిక్ష పెట్టే నర్సుకు రక్షణ ఎక్కడ ఉంటుందని డా. నగేష్ ప్రశ్నించారు. ప్రధాన నగరంలోనే మహిళలకు రక్షణ కరువైతే సామాన్య ప్రదేశాల పరిస్థితి ఏంటని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆస్పత్రులలో రాత్రి సమయాల్లో పనిచేసే నర్సులు, మహిళా సిబ్బందికి ఎలాంటి భయాలు లేకుండా సురక్షిత వాతావరణం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని తేల్చిచెప్పారు. మహిళలపై అన్యాయానికి ఒడిగట్టే వారిని ఉపేక్షి ంచకూడదని, నేరం రుజువైన వెంటనే చట్టం ద్వారా తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని చేసే ప్రదేశాలలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక నిబంధనలు అమలు చేయాలని కోరారు. శిరీష కుటుంబానికి న్యాయం జరిగే వరకు సమతా సైనిక దళ్ అండగా నిలుస్తుందని డా. మార్షల్ దుర్గం నగేష్ స్పష్టం చేశారు. ఏ ఒక్క అమ్మాయి జీవితం కూడా ఇలా అర్ధంతరంగా ఆగిపోకూడదని, ఇంకెప్పుడూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజం, వ్యవస్థ అప్రమత్తం కావాలని అన్నారు.

ఘనంగా జర్నలిస్ట్ కుమారుడి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా టీ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కాల్వ రమేష్-సుష్మా దంపతుల కుమారుడు ఆయన్ష్ యాదవ్ మూడోవ జన్మదిన వేడుకలు బుధవారం గోదావరిఖని తిలక్‌నగర్‌లోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ , ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ష్ యాదవ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పెరిగి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లైసెట్టి రాజు, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఓదెల ఫ్లైఓవర్ బ్రిడ్జి నమూనాను మార్చాలని కలెక్టర్‌కు వినతి అందజేసిన సర్పంచ్ సతీష్

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల గ్రామంలో మంజూరు కానున్న ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ నమూనాను మార్చి, ప్రజలకు మరింత ప్రయోజనకరంగా ఉండే విధంగా 'టీ' బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు ఇట్టి ఫ్లైఓవర్ బ్రిడ్జి నమూనాను పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించిప్రస్తుతం డి86 కెనాల్ నుంచి రైల్వే ట్రాక్ మీదుగా హైస్కూల్ రోడ్డులోని పెంట ఐలయ్య ఇంటి వరకు ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు. అయితే ఈ నమూనాకు బదులుగా తారకరామ కాలనీ గేట్ పక్కన ఉన్న అప్రోచ్ రోడ్డును ఫ్లైఓవర్‌కు అనుసంధానం చేసి, పల్లె ప్రకృతి వనం సమీపంలో ఫ్లైఓవర్‌కు అటాచ్ చేస్తే 'టీ' ఆకారంలో బ్రిడ్జి నిర్మించవచ్చని వివరించారు.ఈ విధంగా నిర్మిస్తే తారకరామ కాలనీ గేట్ వద్ద ప్రత్యేకంగా అండర్ బ్రిడ్జి అవసరం ఉండదని, బ్రిడ్జి కింద నుంచి ప్రత్యేక రహదారి నిర్మించాల్సిన అవసరం కూడా ఉండదని తెలిపారు. జిల్లా కేంద్రం వైపు నుంచి తారకరామ కాలనీ వద్ద నేరుగా 'టీ' బ్రిడ్జి నిర్మించడం ద్వారా రైల్వే గేట్ వద్ద ఎలాంటి అడ్డంకులు లేకుండా భవిష్యత్తులో జమ్మికుంట వైపు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు.అలాగే మండల కేంద్రానికి వెళ్లే ప్రజలు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నేరుగా రాకపోకలు సాగించవచ్చని, ప్రతిపాదిత 'టీ' బ్రిడ్జి అన్ని విధాలుగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎమ్మెల్యే విజయరమణ రావు, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ప్రజల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్లైఓవర్ నిర్మాణ నమూనాలో మార్పులు చేసి, 'టీ' బ్రిడ్జిగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరునట్లు అలాగే జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వెంటనే రైల్వే అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపినట్లు సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ కు తెలిపారు

ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు

జూలపల్లి,ప్రభాతవార్త:



రైతులకు ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం ఆత్మ పథకం కింద ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దాపూర్ గ్రామ రైతు జక్కని శంకరయ్య ఎరువులు,పురుగు మందులు వినియోగించకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటల గురించి వివరించారు.వేప గింజల కషాయం,గోమూత్రం,ఆవు పేడ, జీవామృతం మొదలగు కషాయాల గురించి,ఉపయోగాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగర శ్రీనివాస్, ఉప సర్పంచ్ జె కె యాదవ్,ఎఈఓ కిరణ్మయి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతాం

కోరుట్లలో బీఆర్ఎస్ శ్రేణుల సమరభేరి

హామీల అమలులో కాంగ్రెస్ తీరుపై బీఆర్ఎస్ నిరసన

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, ప్రభాతవార్త :





వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెసు తగిన బుద్ధి చెబుదామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ చేష్టలను అడుగడుగునా నిలదీద్దామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో వైఫల్యంపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్లలో సమరభేరి నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. ముందుగా కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి కల్లూరు రోడ్డు, జాతీయ రహదారి మీదుగా కోరుట్ల కొత్త బస్టాండ్ వరకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల నేతృత్వంలో ర్యాలీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ సర్కార్ వెయ్యి మంది అమాయకులను బలి తీసుకుందని విమర్శించారు. అబద్ధపు హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని, రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తు అందిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కనీసం 8 గంటల కరెంటు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని రైతుబంధు, రైతు బరోసా, రైతు రుణమాఫీ, పెట్టుబడి సాయం పథకాలను అరకొరగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రైతులు యూరియా సరఫరా లేక నానా కష్టాలు పడుతున్నారని, పట్టించుకోవలసిన మంత్రులు ఢిల్లీకి డబ్బు సంచులను మోస్తూ తమ పదవులు కాపాడుకునేందుకు అధిష్టానం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతాంగం పరిస్థితి ఆందోళనకరంగా మారిందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉద్యోగులకు జీతాల పెంపు ఊసేలేదని, రాష్ట్ర ఆదాయం గణనీయంగా పడిపోయిందని, రాబడి లేక ఆర్థిక పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో తీసుకువచ్చిన ఐటీ కంపనీలో ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. తన ఆస్తులు పెంచుకునేందుకే కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి కి టైమ్ సరిపోవడం లేదని, ప్రజల ప్రజల బాగోగులు ఏం పట్టించుకుంటాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అసమర్థ అరాచక పాలన కొనసాగుతుందని ప్రశ్నించే గొంతుకలను నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పేరిగిపోయిందని, వ్యాపారాలు సాగడం లేదని, రియల్ ఎస్టేట్ దెబ్బతిందని, ప్రజలకు ఆదాయ మార్గాలు మూసుకుపోయి అవస్థలు పడుతుంటే అందాల పోటీల పేరుతో వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్నిసీఎం రేవంత్రెడ్డి దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అసమర్థ కాంగ్రెస్ పాలకులను గద్దె దించుతామన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం 420 ఫీట్ల కాంగ్రెస్ హామీలతో కూడిన ప్లేక్సీని ప్రదర్శించారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

జువ్వాడి భవన్‌లో రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో దివంగత నేత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావుమాట్లాడుతూ మహానేత పేదల పెన్నిధి పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం తో తమకు ప్రత్యేక అనుబంధం ఉండేదని గుర్తు చేశారు. వారు నిరంతరం పేద ప్రజల శ్రేయస్సు కోసమే ఆలోచించే వారని, అలాంటి మహా నేతని కోల్పోవడం తెలుగు ప్రజలకు బాధకరమైన విషయం అన్నారు. ముఖ్యమంత్రి ని పని చేసినప్పుడు వారి పని తనంలో యావత్ భారతదేశం చూపు తనవైపు చేసేలా చేశారన్నారు. జనం కష్టాలను తెలుసుకునేందుకు చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్రలో ప్రజలు రైతుల కష్టాలను చూసి చలించిపోయారన్నారు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి ఎంతో నిజాయితీ భద్రతతో కృషి చేసిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం కల అనుకుంటే ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి వారి కలను నిజం చేశారని , ఉన్నత పదవులు కొనలేమని భావించిన సరస్వతి పుత్రులకు ఫీజు రియంబర్స్మెంట్ వరం కల్పించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజు,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జగిత్యాల జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఏంఏ నయీమ్, కౌన్సిలర్ తోట గంగాధర్,కోఆప్షన్ సభ్యులు బొద్దూరి సతీష్ కుమార్, నాయకులు పుప్పాల ప్రభాకర్,ఆర్ భూమయ్య, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వన్ పాషా, ఎంబేరి నారాయణ, చిట్ మెల్లి రంజిత్ గుప్తా, శేఖర్ రెడ్డి, నజ్జు, లింబాద్రి, ఓలెపు రాజేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



జనసేన పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, సనాతన ధర్మ పరిరక్షకుడు కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్లలోని అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, నంది చౌరస్తాలో కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వోడ్నాల రామారావు, వోడ్నాల సౌజన్య , మాసం విజయ్ కుమార్, దాసోహం అనిల్, కట్ట రంజిత్, తుమ్మ సురేష్, కోటగిరి సంపత్, ఉష కొల్ల శశి, ప్రణీత్, సంజీవ్, రాకేష్, రాజు, గణేష్, నరహరి, జన సైనికులు, మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



చాప కిషోర్ మృతి పట్ల నివాళి

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది చాప కిషోర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కోరుట్ల కోర్టు ఆవరణలో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి పావని ఆధ్వర్యంలో కిషోర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. చాప కిషోర్ మృతి న్యాయ రంగానికి తీరని లోటని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సుతారి శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీ గొనే రాజేష్ ఖన్నా, కోశాధికారి చింతకింది ప్రేమ్ కుమార్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల నిరసనకు సంఘీభావం

కోరుట్ల, ప్రభాతవార్త :



మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ వై. అనూప్ రావు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణలు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి మున్సిపాలిటీల్లో చెమటోడ్చి పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడటం అత్యంత దారుణమని మండిపడ్డారు. జీవో నెంబర్ 1181ను వెంటనే ఎత్తివేయాలని, కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దాదాపు 20 సంవత్సరాలుగా ప్రజలకు, మున్సిపల్ వ్యవస్థకు సేవలందిస్తున్న కార్మికులను నేడు నిరక్ష్యం చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల కష్టాలు మాత్రం మారకపోవడం బాధాకరమన్నారు. పేద కార్మికుల శ్రమను ఉపయోగించుకుని, వారి హక్కుల విషయానికి వచ్చేసరికి ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటని తీవ్రంగా విమర్శించారు.మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల పోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతుగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం మరింత ఉధృతంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్,మ్యకల గణేష్, గండె నవీన్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి బాల్క ప్రేమ్ సాగర్ ,మాజీ కౌన్సిలర్ పెండం గణేష్, యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ రెడ్డి, దళిత మోర్చా అధ్యక్షులు బెక్కాం అశోక్, బీజేపీఎం ప్రధాన కార్యదర్శి దామా శ్రావణ్, బీజేపీఎం కార్యదర్శి గుద్దేటి మనోజ్ సీనియర్ నాయకులు గుద్దేటి రాజేందర్, జక్కుల ప్రవీణ్, శంకు నరేందర్ మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు

రాష్ట్రంలో ప్రజా వంచన పాలన నడుస్తుంది

జగిత్యాల నుండే రేవంత్ రెడ్డి పతనం ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యం పై 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీ ప్రదర్శనతో ర్యాలీ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల బాకీ కార్డు పంపిణీ చేస్తూ..నినాదాలు..కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీల వైఫల్యాలను నిరసిస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో గులాబీ దండు కదిలింది..జగిత్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి..బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ పూల మాలలు వేశారు.బీ ఆర్ ఎస్ పార్టీ జెండాలు, ప్రభుత్వ వైఫల్యాల ఫ్లకార్డులు పట్టుకొని, ప్రభుత్వానికి వ్యతిరేకముగా నినాదాలు చేస్తూ జగిత్యాల కొత్త బస్టాండ్ నుండి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.మెడలో గులాబీ కండువాలు వేసుకొని..భారీ పార్టీ జెండాలు పట్టుకొని, గుండెల నిండా గులాబీ అభిమానం తో అడుగులో అడుగు వేసుకుంటూ కొత్త బస్టాండ్ నుండి పాత బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ఆర్ డీ ఓ కార్యాలయం వద్ద ఎదుట చేసిన సమావేశంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..దశాబ్దకాలం దేశంలోనే తెలంగాణ ను కెసిఆర్ ఆదర్శంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారు.వెయ్యి రోజులు గడుస్తున్న ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు చేయడం6 లేదు..జగిత్యాలలో ఎమ్మెల్యేను బీ ఆర్ ఎస్ నాయకులు కష్టపడి గెలిపిస్తే రేవంత్రెడ్డి సంకలో చేరిండు.రాష్ట్రంలో ప్రజా పాలన నెపం తో ప్రజా వంచన పాలన సాగుతోంది.కేసీఆర్ పాలనలో రైతు మరణిస్తే రైతు బీమా కింద ఐదు లక్షలు ఇచ్చారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు భరోసా ఇచ్చారు.రివర్స్ పంపింగ్ తో నీటిని ఎత్తిపోశారు.రేవంత్ పాలనలో కరెంట్ ఎప్పుడూ వస్తా ధో తెలియదు..7రసాయనిక ఎరువుల పై ఆంక్షలు పెట్టి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారు..ఓటుకు నోటు కు దొంగ..రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో దొంగల రాజ్యం నడుస్తుంది.ఓటుకు నోటు కేసు లో కేసీఆర్ దెబ్బకుచంద్ర బాబు నాయుడు పారిపోయాడు.కేసీఆర్ గొల్ల కురుమల కుల వృత్తులను ప్రోత్సహించేందుకు గొర్రెలు పంపిణీ చేశారు.రేవంత్ పాలనలో ఉచిత చేప పిల్లలు సకాలంలో పంపిణీ చేయడం చేయడం లేదు..ఊరూరా బెల్ట్ షాపులు పెరిగాయిఎక్సైజ్ ఆదాయం 18 వేల కోట్ల నుండి ముప్పయి ఆరు వేల కోట్ల ఆదాయం పెరిగింది.కాంగ్రెస్ వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా నాలుగు లక్షల పెన్షన్లు రద్దు చేశారు.చేయూత పెన్షన్ 4000 ఇస్తామని చెప్పి వెయ్యి రోజులు గడుస్తున్నాయి.. బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భారీ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు.రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతోంది..పుట్టిన పిల్లలకు ఆర్థిక సాయంతో పాటు కెసిఆర్ కిట్ ఇచ్చారు.కేసీఆర్ పథకాలు కనుమరుగు చేస్తున్నారు.రేవంత్ రెడ్డి కిట్ పేరు పెట్టుకోనీ పథకం కొనసాగించాలని సూచించారు.నిరుద్యోగులకు భృతి ఇస్తామని మాట మరిచారు.యూఅందరూ కస్టపడి తెలంగాణ సాధించుకున్నాం.కెసిఆర్ పాలనలో గొర్రెలు, ఉచిత చేప పిల్ల లు పంపిణీ చేసినం.అడుగక ముందే వరాలు ఇచిన దేవుడు కెసిఆర్.కాంగ్రెస్ నుండి విముక్తి పొంది కేసీఆర్ గారితో కలసి పని చేసే అవకాశం పొందానుదేశంలో ఎక్కడ లేని విధముగా మహేష్ కుమార్ గౌడ్ కుల గణన చేసినం అంటారు.కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వే లో 51 శాతం ఉంటే రేవంత్ రెడ్డి సర్వే లో ఐదు శాతం బీసీ జనాభా శాతం తగ్గింది.ఏటా జనాభా పెరుగుతుందా తగ్గుతుందా.. మహేష్ కుమార్ గౌడ్ లెక్కలు రావా..స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకుంటె ఒక్కరికీ కూడా ఇవ్వలేదు.బీసీ సబ్ ప్లాన్ ఏట 20 వేల కోట్ల చొప్పున నిధులు ఇస్తామని చెప్పి, రెండు వేల కోట్లు కూడా ఇవ్వలేదు.ఉద్యోగాలు ఏటా రెండు లక్షలు ఇస్తామని చెప్పి, ఇవ్వలేదు..ఫీజు రీయింబర్స మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల ఉసురుబోసుకుంటున్నారు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీ రీయింబర్స్మెంట్ అమలు చేస్తే, కెసిఆర్ పటిష్టంగా అమలు చేశారు రేవంత్ పాలనలో విద్యా, ఉద్యోగాలు, ఉపాధి లేదు.. పచ్చ కళ్ళలోడికి లోకమంతా పచ్చగా కనపడుతున్నట్టుగా ఉంది.రైతు భరోసా..రైతు బీమా కు మంగళం పాడారు.ధాన్యం క్వింటాల్ కు బోనస్ ఇస్తామని చేప్పి బోగస్ చేశారు.ఆరు గ్యారంటీల అమలు మరిచిపోయారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు. వైఎస్సార్ 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు విద్య, మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చాయని, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత కల్పించారని కొనియాడారు.అలాగే 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వైద్యం అందేలా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ ,ఉపాధ్యక్షులు వేముల రాజేష్, సర్పంచుల మండల ఫోరం అధ్యక్షులు కాసరపు బాలగౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్తో కాలు కోల్పోయిన విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన వైద్యుడు మహేష్ రెడ్డి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం మ్నాడపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సబనవేని మనోజ్ అనే 9 వ తరగతి చదువుతున్న విద్యార్థి కి క్యాన్సర్ సోకి కుడికాలు కోల్పోయి కుటుంబంలో విషాదం అలుముకొని, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న కరీంనగర్ వన్ హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు, బాధితుడి కి నేను ఉన్నానని భరోసానిచ్చారు, ఈ మేరకు వైద్యులు మర్రి మహేష్ రెడ్డి బుధవారం బాధితుడు మనోజ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు, ఈ సందర్భంగా బాధితుడికి కుడికాలు శస్త్ర చికిత్స కు దారితీసిన కారణాలను అడిగి తెలుసుకొని అనంతరం రూ,5000 ఆర్థిక సహాయం అందజేశారు, అంతేకాకుండా తొలగించిన కాలుస్థానంలో పరికరాన్ని, వైద్య సహాయం కోసం తన వంతు సాయం అందిస్తానని తెలిపారు, కార్యక్రమంలో మేడం పల్లి ఉప సర్పంచ్ కొక్కర మల్లేశం యాదవ్ తోపాటు రంజిత్, అనిల్, మహేష్, హరీష్, లక్ష్మణ్ ,గంగాధర్, నితిన్, హరీష్, రాఘవేంద్ర పాల్గొన్నారు,

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల

అమలుపై బీఆర్ఎస్ నిరసన

మండలం నుంచి తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్ ప్రభాత వార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బుధవారం జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సారంగాపూర్ మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి తమ సంఘీభావాన్ని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తేలు రాజు, సర్పంచులు ఆకుల రమేష్, సంతోష్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ సత్యం రావు, అనంతుల గంగారెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్, భాస్కర్ నాయక్, మర్రిపెల్లి శేఖర్, సుమన్ నాయక్, రాయమల్లు, రమేష్, వెంకటేష్, తిరుపతి, వేణు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ఐ కేసు నిందితుడు అబ్దుల్ సలీంకు ఒక రోజు పెరోల్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

దేశంలో నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సంస్థ కార్యకర్తగా పనిచేస్తూ,సుమారు 33 నెలల క్రితం నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులచే అరెస్టయిన జగిత్యాలకు చెందిన అబ్దుల్ సలీంకు న్యాయస్థానం ఒక రోజు పెరోల్ మంజూరు చేసింది.సలీం చిన్నమ్మ ఇటీవలే మరణించడం,కుటుంబ సభ్యులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండటంతో మానవీయ దృక్పథంతో కోర్టు ఈ పెరోల్ను అనుమతించింది.ప్రస్తుతం హైదరాబాద్లోని చంచల్గూడా కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న సలీంను హైదరాబాద్ పోలీసులు బుధవారం జగిత్యాలకు తీసుకువచ్చారు. పెరోల్ సమయం ముగిసిన వెంటనే,కట్టుదిట్టమైన పోలీసు భద్రత నడుమ అతడిని తిరిగి హైదరాబాద్లోని చంచల్గూడా జైలుకు తరలించనున్నారు.

శిరీష హత్యను ఖండిస్తూ జగిత్యాలలో వైద్య సిబ్బంది ఆందోళన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:హైదరాబాద్లోని ప్రైమ్ హాస్పిటల్లో



స్టాఫ్ నర్స్గా పనిచేస్తున్న శిరీషపై సలావుల్లా ఖాన్ అనే వ్యక్తి అత్యాచారం చేసి హత్య చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంక్షేమ ఆస్పత్రి ముందు నర్సులు,నర్సింగ్ వైద్య విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. నిందితుడిని కేవలం అరెస్ట్ చేయడమే కాకుండా వెంటనే ఎన్కౌంటర్ చేయాలని, బాధితురాలి కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు.ఈ నిరసన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కార్మిక సెల్ కన్వీనర్ కట్ట విజయకుమార్ హాజరై పూర్తి మద్దతు తెలిపారు.వైద్యాధికారులు,సిబ్బందిపై జరుగుతున్న ఇటువంటి దాడులను ఖండిస్తూ నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది నాగమణి,వరలక్ష్మి,సుభాషిణి,రమ్యకృష్ణ, దామోదర్,ఎండి ఖదీర్,సంతోష్, వి.మధు, రఘువీర్లతో పాటు ఇతర స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎండపల్లిలో వృద్ధుడి మృతి

ఎండపల్లి ప్రభాతవార్త



ఎండపల్లి గ్రామానికి చెందిన మృతుడు బొంగని కిష్టయ్య(79) అనునతనికి ముగ్గురు కొడుకులు ఇద్దరు బిడ్డలు సంతానం కాగా తన రెండవ కొడుకు అయినా బొంగాని సత్తయ్య గత కొన్ని రోజులకు క్రితం గ్రామంలో కొంతమంది దగ్గర అప్పులు చేసి ఎటో వెళ్లిపోయినాడు, అప్పటినుండి మృతుడు, తన కొడుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలి అని బాధపడుతూ మనస్థాపం చెంది, ఈరోజు మధ్యాహ్నం 1:00 గంటకు తన ఇంటి మెట్ల కు ఉన్న ఇనుప చువ్వకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని తన చిన్న కొడుకు బొంగాని శ్రీనివాస్ ఇచ్చిన వెల్గటూర్ పోలీసు వారు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

మెట్‌పల్లిని హరితమయంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

7, 16, 26వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ ప్రారంభం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణతో పాటు మెట్ పల్లి పట్టణాన్ని హరితమయంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పేర్కొన్నారు. బుధవారం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 7, 16, 26వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెరగడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని, ప్రజల భాగస్వామ్యంతోనే హరిత మెట్‌పల్లి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బొడ్ల రమేష్, అరిసె వనజ, ధర్మపురి స్వరూప, గుడికందుల అజయ్, పందిరి రమేష్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, నాయకులు మైలారపు రాంబాబు, ధర్మపురి వేణుగోపాల్, అరిసె మురళి, శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని సాయికృష్ణ టాకీస్ లో పవన్ కళ్యాణ్ నటించిన పంజా సినిమా విడుదల సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసి



తెలంగాణలోనూ జనసేన పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఇకపై ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరింత చురుకుగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆనంద్, రాజగౌడ్, లింగమూర్తి, కడారి శ్రీకాంత్, కిషోర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ జీ రామ్ జీ గ్రామసభ

మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలో వి. బీ. జీ రామ్ జీ గ్రామ సభ బుధవారం రోజున జరిగినది. గ్రామం లో ఉన్న పలు సమస్యల పై చర్చించారు. సీసీ రోడ్డు పనులు, కోతుల బెడద తీర్చాలని సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి కోరారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ కొత్త చట్టం ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుండి 125 రోజులకు పెంచారు అని అన్నారు. కోతుల సమస్య పై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్, వార్డు సభ్యులు ముష్కరి రమేష్,అరికుప్పల రాజం,ఎనుగంటి నరేష్,ముత్యాల గంగారాజం,కొంపెల్లి



రాకేష్,కదుర్కపు లక్ష్మి రాజేందర్,కాషవత్తుల లక్ష్మి రాజేందర్, మొరపు లక్ష్మి గంగా రాజం,ఏనుగు లక్ష్మి వెంకట్ రెడ్డి,శనిగారపు లావణ్య నరేష్, అల్లె లత చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి కోటగిరి ఆనంద్ గౌడ్,మరిపెల్లి మల్లయ్య,పెద్దిరెడ్డి లక్ష్మ ణ్, ఉయ్యాల లక్ష్మ ణ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని 11వ వార్డు సభ్యులు షబ్బీర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై, కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేసి, నూతన గృహంలో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాట్ల సోమయ్య, స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్, ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి, జలపతి రెడ్డి, నల్ల రాజన్న, డీసీసీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నందు మల్లయ్య, మల్లాపూర్



గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాఘవపేట-నడికుడ మధ్య భూ రీసర్వేను రద్దు చేయాలి

ఆర్డీవో కార్యాలయం ఎదుట ఇరు గ్రామాల రైతుల ధర్నా

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :రాఘవపేట-నడికుడ గ్రామాల మధ్య చేపట్టిన భూ రీసర్వేను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇరు గ్రామాల రైతులు, వీడీసీ సభ్యులు బుధవారం మెట్‌పల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఇరు గ్రామాల మధ్య ఉన్న గుడ్డనుగుల గుట్ట ప్రాంతంలోని రెవెన్యూ భూమిని ఏళ్లుగా పశువుల మేత కోసం ఉపయోగించుకుంటున్నామని రైతులు తెలిపారు. అయితే కొద్ది సంవత్సరాల క్రితం నడికుడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు పట్టా ఉందంటూ ఆ భూమిలో ఆయిల్‌పామ్ సాగు చేపట్టడాన్ని ఇరు గ్రామాల



రైతులు వ్యతిరేకించారు.భూమిపై వివాదం నేపథ్యంలో సర్వే నిర్వహించవద్దని గతంలో కలెక్టర్, మెట్‌పల్లి ఆర్డీవోలకు వినతిపత్రాలు అందించినప్పటికీ, మంగళవారం ఆర్డీవో, తహసీల్దార్ సమక్షంలో సర్వే నిర్వహించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ రీసర్వేను రద్దు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు.ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్, నడికుడ సర్పంచ్ సమతా రాజన్న, ఉపసర్పంచ్ సెగంటి మారుతి, మల్లేష్, లక్ష్మ ణ్, గంగ, నరసయ్య, పోతురాజు రవి, దేవారెడ్డి, ఇరు గ్రామాల వీడీసీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

మినీ వాటర్ ట్యాంక్‌కు భూమిపూజ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 12వ వార్డు టీచర్స్ కాలనీలో గల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో భక్తులకు నీటి సౌకర్యం కల్పించేందుకు మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు ననుగొండ నరేష్, పందిరి రమేష్, 12వ వార్డు నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ పరిషత్ నాయకులు గట్టాడి విజయ్ హిందూ, వార్డు ప్రజలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పద్య పఠన పోటీలకు ప్రణవి,అక్షయ

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండల స్థాయి పద్యపఠన పోటీలలో గెలుపొంది జిల్లా స్థాయికి యు.ప్రణవి,జి.అక్షయ అనే విద్యార్థినిలు ఎంపిక అయినట్లు ఎంపిడివో మహేందర్ రెడ్డి తెలిపారు.విద్యార్థుల్లో తెలుగు భాషా సౌందర్యాన్ని,ప్రాచీన పద్య సాహిత్య పరిమళాలను,నైతిక విలువలను పెంపొందించేందుకు ఖితెలుగు భాషా ఘోరం, జగిత్యాల ఆధ్వర్యంలో పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి పద్యపఠన పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ రెడ్డి,మండల విద్యాధికారి కనకతార లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు.ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ..నేటి యాంత్రిక యుగంలో విద్యార్థులు మాతృ భాషను విస్మరించకుండా, ప్రాచీన పద్యాల ద్వారా తెలుగు సంస్కృతిని, నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు.స్పష్టమైన ఉచ్చారణ, భావయుక్తమైన రాగాలాపనతో పద్యాలు ఆలపించిన విద్యార్థుల ప్రతిభను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఇట్టి పోటీలకు ప్రముఖ కవివరేణ్యులు మర్రి భాస్కర్,పెండెం శివానందం లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి,విజేతలను ఎంపిక చేశారు.కాగా జిల్లా స్థాయికి ఎంపికైన విజేతలు: జూనియర్ విభాగం (6, 7 తరగతులు): యు. ప్రణవి (జెడ్పిహెచ్ఎస్ బండలింగాపూర్)సీనియర్ విభాగం(8 నుండి 10 తరగతులు): జి.అక్షయ (జెడ్పిహెచ్ఎస్ బాలికలు మెట్‌పల్లి)విజేతలుగా నిలిచి,జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడంతో పాటు, పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించిన సొప్పరి శ్రీనివాస్,విజయ్ సేన్,టి.నవీన్ కుమార్ ల పర్యవేక్షణలో ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

సైబర్ భద్రతలో ముందస్తు అప్రమత్తతే కీలకం

ఎస్పీ మహేష్ బి. గీతే

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల నియంత్రణకు ముందస్తు అప్రమత్తతే అత్యంత కీలకమని ఎస్పీ మహేష్ బి. గీతే స్పష్టం చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ.. పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, నకిలీ లింకులు, బహుమతుల పేరుతో వచ్చే ఆఫర్లను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఓటీపీలు, బ్యాంకు ఖాతాలు, ఏటీఎం పిన్ వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు. అత్యాశ, భయమే సైబర్ నేరగాళ్లకు ప్రధాన ఆయుధాలని, ఏమాత్రం మోసపోయినా వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని సూచించారు. విద్యార్థులు ఈ విషయాలపై కుటుంబ సభ్యులు, స్నేహితులకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం



'వినాయకుడి బోధనలతో సైబర్ భద్రత' పేరిట రూపొందించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సైబర్ సెల్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా లోన్ యాప్‌లు, డిజిటల్ అరెస్ట్, షేర్ మార్కెట్ మోసాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్సై జునైద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై గులాబీ దళం కదనభేరి

సిరిసిల్లలో 420 మీటర్ల ప్లెక్సీతో భారీ ర్యాలీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలను దగా చేసిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం జిల్లా కేంద్రంలో కదనభేరి మోగించాయి. పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు వినూత్న రీతిలో నిరసన తెలిపారు.కొత్త బస్టాండ్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలతో కూడిన 420 మీటర్ల భారీ ప్లెక్సీ, ప్లకార్డులతో వెయ్యి మంది కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ ప్లెక్సీతో మానవహారంగా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేసేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే



ప్రసక్తే లేదని నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పార్టీ కార్యదర్శి గూడూరి ప్రవీణ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి తుల ఉమ, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన మహానేత వైఎస్సార్ అని అన్నారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగుల జగన్, షేక్ రియాజ్ , కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం , లింగంపల్లి గంగరాజు , జిల్లా కార్యదర్శి చందు , చొక్కాల రాము ,పట్టణ ఉపాధ్యక్షులు బొప్ప దేవయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

గూడెంలో ఆనాటి నీటికష్టాలు ఈ రోజు తీరినట్లే

ముస్తాబాద్ ప్రభాత వార్త:

గూడెంగ్రామ డబుల్ బెడ్ రూం లలో వున్న కాలని వాసులు గతకొద్ది రోజులుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.ఆ సమస్య బుధవారం రోజుతో తీరిపోయింది.గ్రామ సర్పంచ్ శంకర్ 3 లక్షల వ్యయంతో బోర్,పైపులు బుధవారం భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమములో గ్రామ ఉప సర్పంచ్ దగ్గు భవిత నవీన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిటీనేని అంజన్ రావు,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రావు,వార్డు సభ్యులు శాధ శ్రీనివాస్,అంజయ్య, బందెల పర్శారరాములు,తిరుపతి,ఎల్లము, లక్ష్మిపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లగౌడ్,ఎడబోయిన సురేందర్,మాజీ



ఎంపీటీసీ శ్రీధర్,మల్లేషం,తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఆర్జీకి
పరిష్కారం ఇదేనా!
-పరిసర గ్రామాల రైతుల ఆవేదన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మధ్య మానేరు కుడికాలువ నుండి సాగునీటిని విడుదల చేయాలని ఆయా గ్రామాల రైతులు ఆగస్టు 17న ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు అర్జీ సమర్పించారు.అయితే అధికారులు మాత్రం సమాధానం చెప్పారు కాని,ఇప్పటివరకు సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కుడి కాలువ పరిసర ప్రాంతాల రైతులు కొద్ది గొప్పో వర్షపు నీటితో వరి నాట్లు వేశారు.అయితే మధ్య మానేరు నీటిని అధికారులు కాలువ ద్వారా వదిలి రైతులను ఆదుకుంటారనే ఉద్దేశంతో వరినట్లు వేసామని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు.సాగునీటి విడుదల కోసం గ్రామాల రైతులు రోడ్డుపై ధర్నా కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి.మధ్య మానేరులో నీటి నిలువ తక్కువగా ఉండటం వల్ల రైతులకు కుడి కెనాల్ ద్వారా సాగునీటిని అందించలేకపోయామని తెలియపరచడం విడ్డూరంగా ఉందని రైతులు పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం కొద్దో గొప్పో సాగునీటిని కాలువ ద్వారా వదిలి రైతులు వేసిన పంటలను ఎండిపోకుండా చూడాలని ఆయాగ్రామాల రైతులు వేడుకుంటున్నారు.

సిరిసిల్ల వార్త

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వర్ధంతి పురస్కరించుకొని వైఎస్ఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలోని రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బంగ్లా రాజు గౌడ్, ఎండి తాహెర్, కార్యదర్శులు గుర్రం రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, శనిగరపు నరేష్ వర్మ, నాయకులు మల్యాల రాజ్వీర్, గంగరాజు గౌడ్, ఫాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ శనిగరపు శంకర్, దేశెట్టి రాజశేఖర్, పార్టీ పిట్ల వెంకటి, చెరాల పవన్ గౌడ్, గుడికాడి కుమార్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముస్కానిపేట గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ రాజు,ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, నాయకులు చిట్టి ప్రదీప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్ కుమార్,యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్,వార్డు సభ్యులు చేరాల వంశీకృష్ణ గారు,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుమ్మ బాలు,యువజన కాంగ్రెస్ నాయకులు ఒగ్గు మధు,ఈదుల రమేష్,యాస నిఖిల్,మామిడి నాగరాజు, మామిడి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నేతకు బర్త్డే విషెస్ తెలిపిన కేటీఆర్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు ఆసాని శ్రీకాంత్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ ను బుధవారం హైదరా బాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కి కేటీఆర్ స్వీట్ తినిపించి బర్త్డే విషెస్ తెలిపారు.శ్రీకాంత్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు అమర్ రావు,మీసాల కృష్ణ,శ్రీకాంత్ రావు,కడారి నవీన్ రెడ్డి,బెంద్రం పవన్ రెడ్డి,కనకరాజు,అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు..

22ఏ నిషేధిత భూముల జాబితాల రూపకల్పనలో అత్యంత జాగ్రత్త వహించాలి

దేవాదాయ శాఖ భూములపై ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించాలి
అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బి.ఎస్. లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను 22ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. 22ఏ నిషేధిత భూముల జాబితాల తయారీ, పరిశీలన మరియు తుది ఖరారుపై జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ మరియు ఆ శాఖ సిబ్బందితో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ దేవాలయాలు మరియు ఇతర దేవాదాయ సంస్థలకు చెందిన భూముల సర్వే నంబర్లు, ఉప విభాగ సంఖ్యలు, విస్తీర్ణం, భూమి వర్గీకరణ, యాజమాన్య వివరాలు, రెవెన్యూ మరియు దేవాదాయ శాఖ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే 22 ఏ జాబితాలను తుది ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సంబంధిత రికార్డులను పరస్పరం సరిచూసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ భూములు పొరపాటున జాబితా నుంచి మినహాయించబడకుండా, అలాగే తప్పుడు సర్వే నంబర్లు లేదా విస్తీర్ణాలు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని



స్పష్టం చేశారు. ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఎలాంటి లోపాలు, అనధికార మార్పులు లేదా మినహాయింపులు చోటుచేసుకోకుండా ప్రతి ప్రతిపాదనను బాధ్యతాయుతంగా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, దేవాదాయ శాఖ రిజిస్టర్లు మరియు ఇతర ఆధారాలను సమగ్రంగా ధృవీకరించిన అనంతరమే జాబితాలను ఖరారు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, సంబంధిత భూముల విషయంలో ప్రభుత్వ ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోగా సమగ్రంగా పరిశీలించిన, దోషరహితమైన తుది 22ఏ నిషేధిత భూముల జాబితాలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్ఆర్
నిరుపేద వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు
వైయస్సార్ కాలంలో అన్ని వర్గాలకు సమన్యాయం
ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:నిరుపేద వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో శిరస్థాయిగా వైఎస్ఆర్ నిలిచి ఉన్నాడని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కీ.శే వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వారి చిత్రపటానికి పూల మాల సమర్పించి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజంగి నందయ్య ఎస్ చేపట్టిన ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత కరెంట్, ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇలా అనేక పథకాలు ప్రజల్లలో చిరస్తాయిలో ప్రజలు గుండెల్లో ఉన్నాయి.పాదయాత్ర లో పల్లెలను పరిశీలించి రైతులతో మాట్లాడి అధికారం లోకి వచ్చాక రైతు పక్షపాతి పథకాలు ప్రవేశ పెట్టారు.సాగు నీటి అంశాల విషయంలో వైఎస్ ఆశయాలకు అనుగుణంగా స్థానిక జగిత్యాల నాయకులు పనిచేయలేక పోయారు.జగిత్యాలలో ఇందిరమ్మ కాలనీని మంజూరు చేసింది వై ఎస్ ఆర్ గారే అని కొనియాడారు, దీనికి మోలిక సదుపాయాలు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత రెడ్డి గారి ద్వారా పూర్తి చేస్తున్నాను అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గారు తెలిపారు. జగిత్యాల లో అర్బన్ హౌసింగ్ కాలనీ లో వైఎస్ 2008లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే అక్కడ కరెంట్ కనెక్షన్ తీసుకున్నది 2009 వరకు ఒకరు మాత్రమే 2014వరకు పదుల సంఖ్య లో మాత్రమే2020వరకు 170మంది2024లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోలిక సదుపాయాలు కు 36కోట్లు మంజూరు తో ప్రజల్లో ఆశ చిగురించి2026 లో 3500మంది విద్యుత్ కనెక్షన్ తీసుకున్నారు అని ఇందిరమ్మ కాలనీ వాసులకు రేవంత్ సర్కార్ పూర్తి భరోసా కల్పిస్తుంది అని ఎమ్మెల్యే అన్నారు.త్వరలో దాదాపు అన్ని మోలిక సదుపాయాలు పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం పిసిసి సెక్రెటరీ బండ శంకర్,ఎ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, పిసిసి సేవాదళ్ సెక్రెటరీ ముఖేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త. మోహన్, ఎన్ ఎస్ యూ ఐ భార్గవ్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు ద్యావన్ పల్లి. రాజేందర్,డీసీసీ ఉపాధ్యక్షులు జెల్ల. రవి, రేపల్లె. హరి కృష్ణ,డీసీసీ కార్యదర్శి పులి. నర్సయ్య, కూసరి. అనిల్, లైశెట్టి. చంద్ర మోళి, కోలా శ్రీనివాస్,బాల ముకుందం,రెడ్డి సంఘము జిల్లా అధ్యక్షులు కోప్పెర. వెంకట్ రెడ్డి, సురేష్, సతీష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు

రాజన్నకు ఘన నివాళులు
కొడిమ్యాలలో వైఎస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

మహానేత, దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కొడిమ్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ సేవలను, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేపట్టిన పలు కార్యక్రమాలను స్మరించుకున్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోగూరి



నాగభూషణ్ రెడ్డి, కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, యమయూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, అజయ్ రెడ్డి, మ్యాకల మల్లేశం, పాపిరెడ్డి, గోల్కొండ రాజు, లక్ష్మారెడ్డి, నర్సయ్య, నజీర్, స్వామి, కంబాల రాజమల్లు, గాజుల అజయ్, జలంధర్, కవ్వం మధు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త :

సారంగాపూర్ మండలం నాయకపు గూడెం సర్పంచ్ పుష్పనాథ్ పాముకాటుకు గురై జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. పుష్పనాథ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులతో మాట్లాడి అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జగిత్యాల పట్టణం లింగంపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ తురగ రాజిరెడ్డి మనుమడు



అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రిలో పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధితులు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచులు కొలపాక రాజు, రమేష్, శేఖర్ తదితరులు ఉన్నారు

జగిత్యాల వార్త

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు
జనసేన కార్యాలయంలో కేక్ కటింగ్.. మెగా రక్తదాన శిబిరం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త



జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జగిత్యాల పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో భాగంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. జనసేన సీనియర్ నాయకుడు బెక్కం జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలువురు జనసైనికులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ స్ఫూర్తి అన్నారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని, యువత సామాజిక సేవలో మరింతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం మెడికల్ హెల్త్ చెకప్ నిర్వహించి, వైద్య సిబ్బంది పాల్గొన్న వారికి ఆరోగ్య పరీక్షలు చేసి అవసరమైన సూచనలు అందించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ బెక్కం జనార్దన్ జనసేన పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ నెల 9 నుండి మండల స్థాయి
అండర్14, అండర్17 విభాగాల్లో క్రీడా పోటీలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో మండల విద్యాధికారి ములస్తం గంగాధర్ అధ్యక్షతన మండల స్థాయి పాఠశాలల క్రీడల నిర్వహణ కోసం వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని విద్యార్థులకు క్రీడా ఎంపికలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ,ఈ నెల 9వ తేదీన అండర్14, అండర్17 విభాగాల బాలికలకు కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని తెలిపారు.10వ తేదీన అండర్14, అండర్17 బాలుర విభాగానికి కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ పోటీలు, అలాగే 11వ తేదీన అండర్14,అండర్17 బాలబాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అండర్ 14 పోటీలలో పాల్గొనే వారు 1.1.2013 తర్వాత, అండర్17 పోటీలలో పాల్గొనే వారు 1.1.2010 తర్వాత జన్మించి ఉండాలని వయోపరిమితిని స్పష్టం చేశారు.క్రీడల పూర్తి వివరాల కోసం పి.డి కోటేశ్వర్ రావును 9963159111 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, అజయ్ బాబు,మల్లేశ్వరి, వెంకటలక్ష్మి,హారిక, రాజ చందర్,సతీష్,రాధిక తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకుడు లింగంపేట శ్రీనివాస్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామానికి చెందిన పిట్టల రాకేష్ తండ్రికి ఇటీవల కాలికి శస్త్రచికిత్స జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ లింగంపేట శ్రీనివాస్ బుధవారం వారి స్వగృహానికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ పరామర్శలో వారి వెంట నాగరాజ్,శ్రీనివాస్,నరేష్,మధు,విగ్నేష్,మనీష్ తదితరులు ఉన్నారు.

కరీంనగర్‌లో బీఆర్ఎస్ నిరసన



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం బుధవారం చేపట్టారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో సుమారు ఐదువందల మంది కార్యకర్తలు, ప్రజలతో కలిసి తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలతో ఉన్న భారీ ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న ఈ నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలి రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు హోరెత్తించాయి.తెలంగాణలో అబద్ధపు హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనిగంగుల కమలాకర్ ఆరోపించారు.నేడు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కనీసం ఒక్కటంటే ఒక్కటి కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. అన్నదాతలను ఆదుకుంటామన్న కాంగ్రెస్ సర్కార్.. రైతు భీమా పథకానికి తూట్లు పొడిచి మోసం చేసిందని, పేదింటి ఆడబిడ్డకు అండగా నిలవాల్సిన కల్యాణ లక్ష్మి పథకాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక వారి భవిష్యత్తు అగమ్యగోచరంలోకి నెట్టబడిందని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా కష్టాలు మిగిల్చారని, ఆసరా పెన్షన్ల పెంపుదల జాడ లేదని విమర్శించారు. యువతులకు స్కూటీలు ఇస్తామన్న హామీ నీటి మీద రాతలయ్యాయని మండిపడ్డారు. అన్ని రంగాల్లోనూ ఘోరంగా విఫలమైన ఈ ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రశ్నిస్తూనే ఉంటామని గంగుల స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల మోసాన్ని రాబోయే అసెంబ్లీ వేదికగా గట్టిగా ఎత్తిచూపుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి తీవ్ర పోరాటాలు చేస్తామని సర్కార్‌ను గట్టిగా హెచ్చరించారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులను బాకీ కార్డు రూపంలో ముద్రించి బాటసారులకు, వాహనాదారులకు, బస్సులోని ప్రయాణికులకు స్వయంగా ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పెండ్యాల శ్యాం సుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నగరశాఖ అధ్యక్షుడు మీర్ సౌకత్ అలీ, బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు చౌరస్తాలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు బుధవారం పైస మోజెస్, సిరుసిల్ల రాము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ సుఖసంతోషాలతో ఉండాలని జనసేన నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన రాజకీయంగా మరింత ఎదుగుతుందని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేశారు.పవన్ కళ్యాణ్‌కు జనసేన నాయకులు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ నాయకులు సిరిసిల్ల రాము, కొండ సంతోష్, దయ్యాల నాగరాజు, బండి ప్రవీణ్, ప్రేమ్ కుమార్, సిద్దు, జశ్వంత్, కిరణ్, రఘు, మేక మహేష్, కన్నం భూమేష్, బొల్లిరాజు కుమార్, అందే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కవ్వంపల్లి స్వగ్రామంలో ఎన్నికలకు సిద్ధం

-ఓటమి చెందుతే రాజకీయం నుండి తప్పుకుంటా

-మాజీ ఎమ్మెల్యే రసమయి సవాల్



మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వగ్రామమైన పచ్చునూరు గ్రామంలో ఆయనపై పోటీ చేయడానికి నేను సిద్ధమని, ఆ గ్రామ ఎన్నికల్లో నేను ఎమ్మెల్యే కవ్వంపల్లి పై ఓటమి చెందుతే రాజకీయం నుండి తప్పుకుంటానని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సవాల్ చేపట్టారు. బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన నిరసిస్తూ, మానకొండూరు నియోజకవర్గం కేంద్రం పల్లె మీద బస్టాండ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో 420 అమలు చేపట్టాలని భారీ ప్లెక్సీ తో నిరసన చేపట్టారు. బిఆర్ఎస్ రాష్ట్ర పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 మాసాలు అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారంటీలు వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి, నేటికి వెయ్యి రోజులు అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోతే ప్రజలను క్షమాపణ కోరాలని సూచించారు. ఎన్నికల కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకుంటే ప్రజల చేతిలో చెప్పు దెబ్బలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్వగ్రామమైన పచ్చు నుర్ లో పాత్రికేయుల సాక్షిగా ఎన్నికల నిర్వహించుకుందామని, ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కవ్వంపల్లి ని గెలిపించుకుంటే నేను రాజకీయం నుండి తప్పుకుంటానని, ఎమ్మెల్యే ఓడిపోతే ఆయన కూడా రాజకీయ నుండి తప్పుకోవాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలను దోచుకోవడమే తప్ప ప్రజల సంక్షేమం కోసం చేసింది ఏమీ లేదన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ రైతులు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని తెలిపారు. దొంగ హామీలతో గద్దలెక్కిన దొంగ పార్టీని ప్రజలు రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు బిఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజలు ఎమ్మెల్యే ను నిలదీయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు శేఖర్ గౌడ్, సిద్ధం వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, సర్పంచులు పార్నంది కిషన్, పడాల సత్యనారాయణ, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, రావుల రమేష్, గంప వెంకన్న, నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ విద్యార్థికి అంతర్జాతీయ ఫిడే రేటింగ్



కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడతాయని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా రోజు వారి కార్యకలాపాలను చాలా హుషారుగా చేయడానికి దోహదపడతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో పాఠశాల విద్యార్థికి చెస్ లో అంతర్జాతీయ ఫిడే ర్యాంకింగ్ రావడం పట్ల ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వివిధ స్థాయిలలో విజయాలను నమోదు చేయడానికి సహకరిస్తాయని. ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనాలని క్రీడల పట్ల అవగాహన పెంపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. చెస్ క్రీడ ద్వారా విద్యార్థులు జ్ఞాపక శక్తితో పాటు చక్కటి ఆలోచన విధానంపై పట్టు సాధించిన వారవుతారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

ఆహారం, వ్యాయామమే ఆరోగ్యానికి రక్ష

వాకర్స్ కోసం మెగా హెల్త్ క్యాంప్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు నిత్య వ్యాయామం చేయడమే ఆరోగ్యానికి రక్ష అని డా.ఎలగందుల శ్రీనివాస్ అన్నారు. వాసుదేవ హాస్పిటల్, వే హోమియోకేర్, అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137తి కలిసి సంయుక్తంగా డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో ఉదయం వాకింగ్ చేసే వారి కోసం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బీపీ, బ్లడ్ షుగర్, థైరాయిడ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీర బరువును నియంత్రణలో ఉంచుకుని బీఎంఐ సాధారణ స్థాయిలో ఉండేలా చూసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని సూచించారు. ఆరోగ్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాల ద్వారా సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, అవగాహన పెంచి, ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహించవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా వ్యక్తులకు బ్లడ్ షుగర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్‌లో వాసుదేవ హాస్పిటల్ వైదులు డా.ఎలగందుల సౌమ్య , డా.సాయి మేఘన, డా.ప్రీతమ్, డా.తేజస్విని, డా.సునీల్, క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోలా అన్నారెడ్డి, పులాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

1.కేజీ 11గ్రాముల గంజాయి స్వాధీనం

-ఒకరి అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



కరీంనగర్ రూరల్ పరిధిలోని ఇరుకుల్ల గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు దాడి చేసి, 1కేజీ 11గ్రాముల గంజాయితో పాటు ఒక బైక్, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ అనుముల నిరంజన్ రెడ్డి, ఎస్సై లక్ష్మారెడ్డి శనివారం సమ్మక్క గద్దెల వద్ద తనిఖీలు చేపట్టారు. పోలీసులను చూసి పారిపోతున్న ఇద్దరిలో బైపాస్ రోడ్‌కు చెందిన బెజ్జంకి ప్రేమ్ కుమార్ (28)ను పట్టుకోగా, ఇరుకుల్లకు చెందిన కాశిపాక నవీన్ (23) పారిపోయాడు. ప్రేమ్ కుమార్ వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు నవీన్ కోసం గాలిస్తున్నారు. ప్రతిభ చూపిన సిబ్బందిని సిపి గౌష్ ఆలం, ఏసిపి విజయ్ కుమార్ అభినందించారు

ఫారం పాండ్ నిర్మాణానికి భూమి పూజ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో మన్నెంపల్లి గ్రామంలో వి బి జి రాంజీ పథకం కింద ఫారం పాండ్ పనులను ప్రారంభించారు. మేడి మంజుల వ్యవసాయ భూముల్లో ఫారం పాండ్ పనులకు శ్రీకారం చుట్టారు. రైతులకు నీటి వనరులు అందుబాటులోకి తీసుకురావడం, వ్యవసాయానికి మరింత తోడ్పాటు అందించడం లక్ష్యంగా ఈ పనులు చేపట్టడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్, వార్డు సభ్యులు జైపాల్ రెడ్డి, సుదగోని పర్శరాములు గౌడ్, దరిపెల్లి రమ్యశ్రీ, బొజ్జ శ్రీనివాస్, సంధి లక్ష్మి, సుదగోని అనూష, పోతుగంటి రమేష్, సొల్లు విజయనిర్మల పాల్గొన్నారు.

సేంద్రియ పద్ధతులు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించాలి

కె.వి.కె ప్రధాన శాస్త్రవేత్త కే వెంకటేశ్వర్‌రావు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



రైతులు వ్యవసాయంలో రైతులు సేంద్రియ పద్ధతులు పాటించి నాణ్యమైన దిగుబడులు సాధించాలని కె.వికే ప్రధాన శాస్త్రవేత్త కే వెంకటేశ్వర్ రావు అన్నారు.జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి సౌజన్యంతో రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులను అవలంబించి కృత్రిమ ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గించి నాణ్యమైన దిగుబడులను సాధించాలని కోరారు. జీవామృతం బీజామృతం ఘనజీవామృతం అగ్ని ఆస్త్రం వంటి కషాయాలను కెవికె నందు తయారు చేయడం జరుగుతుందని, ఈ విధానాలను రైతులు కెవికె సందర్శించి తెలుసుకోవాలని కోరారు.పత్తి, వరి పంటలో ఎరువుల యాజమాన్యం, సమగ్ర కీటక యాజమాన్యం, జీవన ఎరువులు జీవ నియంత్రణ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు పురుగు మందుల పిచికారి సమయంలో శరీరాన్ని పురుగు మందు వంటిపై పడకుండా పూర్తిగా కప్పుకోవాలని కోరారు.కళ్ళకు అద్దాలు, చేతులకు ఆయిల్ రాసుకోవాలని కోరారు.హుజురాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు, హుజురాబాద్ జి సునీత మాట్లాడుతూ వ్యవసాయంలో వచ్చినటువంటి అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని లాభసాటి వ్యవసాయం చేయాలని సూచించారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో రైతులు విబిజి రాంజీ పథకంలో పంట కుంటలు నిర్మించుకోవడానికి అవకాశం ఉందని, ఆరు తడి పంటలు సాగు చేస్తున్న రైతులు సంబంధిత నీతి ఎఫ్ఏ ను కానీ,ఏఈఓ ను కానీ సంప్రదించాలని కోరారు.నీటి కుంటలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నీటిని సంరక్షి ంచుకొని భూగర్భ జలాలని పెంపొందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో సబ్సిడీ అందిస్తున్నదని, ఇట్టి ఆయిల్పామ్ పంట సాగు చేసి అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు.రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలైనా కంది, పెసర, మినుము, అలసందలు ఆముదం వంటి ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజెర్ యాప్ ఫార్మర్ రిజిస్ట్రీ కి అనుసంధానంలో పనిచేస్తుందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లు సాగు చేస్తున్న రైతులు తప్పకుండా సంబంధిత డీలర్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలని , సొంత విత్తనం వేసుకున్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారినీ సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, సంపత్, సాయి కుమార్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆద్యుడు వైఎస్ఆర్

హుజురాబాద్‌లో ఘనంగా 17వ వర్ధంతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బుధవారం హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోర్నపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహానికి, అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు, రైతుల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్ చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, 108 అంబులెన్స్ సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. కులమతాలకు,



రాజకీయాలకు అతీతంగా ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించిన గొప్ప నాయకుడు రాజశేఖరరెడ్డి అని కితాబిచ్చారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు కిరణ్, సీనియర్ నాయకులు బండారి సదానందం, సందమల్ల నరేష్, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మర్రివానిపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ఇల్లందకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మర్రివానిపల్లి గ్రామంలో బుధవారం జమ్మికుంట ఆదిత్య, అమృత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శ్రీనివాస్ జనరల్ మెడిసిన్, డాక్టర్ భరత్ న్యూరాలజిస్ట్, డాక్టర్ గ్రీష్మ గైనకాలజిస్ట్ లచే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పూర్తి ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గ్రామాల్లో పేదలకి ఉపయోగపడే ఎటువంటి మరిన్ని కార్యక్రమాలు ముందు ముందు వివిధ గ్రామాలకు మా ఉచిత వైద్య సేవలను అందజేయడంలో ఆదిత్య, అమృత హాస్పిటల్ యాజమాన్యం ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కడారి పద్మనవీన్, వార్డు కౌన్సిలర్లు జుజాటి శ్రీవాణి, ఎడ్ల చిరంజీవి, ఎరుబాటి నాగరాజు, రౌతు రాజేష్, కోడం సంజీవ్, భైరి రవీందర్, ఏనుగు శోభారాణి, గ్రామ పెద్దలకు ఆదిత్య, అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

9 నుంచి హుజురాబాద్ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త :

ఈ నెల 9వ తేదీ నుంచి 11 వరకు హుజురాబాద్ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు నిర్వహిం చనున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) వి. శ్రీనివాస్ తెలిపారు. క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై బుధ వారం స్థానిక ఎంఆర్సీ భవనంలో ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో బాల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ చిరుత శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు) పాల్గొన్నారు.

ఉప్పల్ వద్ద ఉద్రిక్తత

బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ

కమలాపూర్: ప్రభాత వార్త:కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో



మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు గ్రామంలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడంతో వివాదం మొదలైంది. బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించా లంటూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. దీంతో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య మాటా మాటా పెరిగి తోపులాటకు దారితీసింది. ఇరు వర్గాలు పరస్పరం దాడులకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను అడ్డుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.



ప్రసాదాచార్యులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

కూతురికి లక్ష రూపాయల ఆర్థిక సహాయ అందజేత..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం దశదిన కర్మకు హాజరైన హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్‌లు విలాసాగర్ గ్రామంలో ప్రసాదాచార్యుల కుటుంబ సభ్యులను కలిసి ఓదర్చారు. అంతుకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రసాదాచార్యులు హైందవ సాంప్రదాయాన్ని దశదిశలా వెలిగింపజేసారని, ఆయన జగమెరిగిన బ్రాహ్మణుడని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కొనియాడారు. జమ్మికుంట పట్టణంలో ఆయన చేతుల మీదుగా అనేక సంవత్సరాలుగా లక్ష్మి గణపతి శిరిడి సాయిబాబా ఆలయం, అతిపెద్ద పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్నాయని ఆయన చేసిన సేవలు ప్రజల్లో ఆయనకు ఉన్న మంచితనం చిరస్మరణీయమన్నారు. గొప్ప వాక్ చాతుర్యం కల్గిన ప్రసాదాచార్యులు తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో స్ఫూర్తినిచ్చారని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఆయన ఏకైక కుమార్తెకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శ్రీధర్, రాచమల్ల వంశీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ అభిమానులు, నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు పలువురు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం, సమాజ మార్పు కోసం అంకితభావంతో పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, ఎల్లవేళలా ప్రజలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ స్థానిక నాయకులు మద్దెర్ల కుమారస్వామి, వంశీ, వినోద్, శేఖర్ లతో పాటు జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే యువకులపై కఠిన చర్యలు

గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

రాత్రి వేళల్లో అనవసరంగా రోడ్లపై తిరిగే యువకులపై కఠిన చర్యలు ఉంటాయని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్, ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బైక్‌లపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు, వీధులు, రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న యువకులను, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 30 మంది యువకులను, వారి ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి, వారిపై ఈపెట్టీ కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. గంజాయి వినియోగం లేదా విక్రయానికి అవకాశం ఉన్న ప్రాంతాలు, బెల్ట్ షాపులు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కొంతమందిని అదుపులోకి



తీసుకోవడంతో పాటు రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని, ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ లేదా గుంపులుగా తిరుగుతూ కనిపిస్తే వారిని అదుపులోకి తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి, రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు వెళ్లకుండా చూడాలని కోరారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి వేళల్లో బయట తిరగడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ ఆపరేషన్ చబుత్రాలో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, రామగుండం ఎస్ఐ సంధ్య, అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి తో పాటు పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఈఎస్ఐ శ్రీరామ్ డెబ్భై ఐదవ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు,ప్రజలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలకేంద్రంలో బుధవారం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డెబ్భై ఐదవ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ శ్రీరామ్,అటవీ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు,గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మొక్కలను నాటి వాటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ శ్రీరామ్ మాట్లాడుతూ పచ్చదనం,పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా అవి పెద్ద వృక్షాలుగా ఎదిగే వరకు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.వృక్ష సంపద పెంపొందించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడంతో పాటు వర్షపాతం పెరగడం,భూగర్భ జలాలు పెంపొందడం,కాలుష్యాన్ని తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.ప్రతి ఇల్లు,ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం,అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలని,యువత ప్రత్యేకంగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సందీప్,కానిస్టేబుల్స్ వెంకటేష్, ప్రశాంత్, శిరీష,అమరగాని చంద్రయ్య,బొగ్గాని రమేష్, అమరగాని పర్శ రాములు,కొమురయ్య,చంద్రిమోళి, ధర్మయ్య, మల్లేష్, తిరుపతి,భూసారపు మహేందర్,మడక పర్శ రాములు.స్థానిక ప్రజలు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనం పెంపునకు కృషి చేస్తామని తెలిపారు.

వరి పంట సాగులో రైతులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



వరి పంట సాగులో యాజమాన్య పద్ధతులు మెలకువలు గురించి రైతులకు మండల శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర అవగాహన కల్పించారు పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అక్కల బాపు పొలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వరి పంట సాగులో మెలకువలు , యాజమాన్య పద్ధతులు, సీజనల్ గా వచ్చే రోగాలు, పురుగులు వాటి నివారణ పద్ధతులు రైతులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఇప్పలపల్లి సర్పంచ్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మెన్ రాజమల్లు మండల వ్యవసాయ అధికారి సంధ్య ఏఈవోలు ఈశ్వర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, స్పందన , రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

ఓదెలలో దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను ఓదెల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్యాల ప్రదీప్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. ఓదెల మండల ప్రజల తరపున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తీర్థాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేరుకు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, మేకల రవి, శాతర్ల కుమార్, తిరుపతి, రామినేని శివ, కృష్ణ, శివప్రసాద్, అనిల్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



లోవోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

సర్పంచ్ సోమ కుమార్‌బొంపెల్లి సబ్ స్టేషన్‌లో ఏఈకి రాగినేడు రైతుల వినతి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



లోవోల్టేజ్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే గ్రామ రైతులందరినీ కలుపుకుని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ సోమ కుమార్ హెచ్చరించారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో గత కొద్ది రోజులుగా విద్యుత్ సరఫరాలో తీవ్ర హెచ్చుతగ్గులు, లోవోల్టేజ్ సమస్యతో వ్యవసాయ బోర్ మోటార్లు పనిచేయడం లేదని, స్టార్టర్లు మాటిమాటికీ ట్రిప్ అవుతున్నాయని రైతులు వాపోయారు. పంటలు ఎదుగుదల దశలో ఉండి నీరు అత్యంత కీలకమైన ఈ సమయంలో కరెంట్ సక్రమంగా రాకపోవడంతో తీవ్ర ఆందోళన చెంది, సమస్య పరిష్కారం కోసం బుధవారం గ్రామ సర్పంచ్ సోమ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బొంపెల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌కు తరలివెళ్లి అసిస్టెంట్ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిస్థితి చేయిదాటి పైర్లు ఎండిపోయే వరకు అధికారులు తాత్సారం చేయకుండా వెంటనే క్షేత్రస్థాయికి వచ్చి విద్యుత్ లైన్లను పరిశీలించాలని డిమాండ్ చేశారు. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తక్షణమే అదనపు ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసి, నాణ్యమైన పూర్తిస్థాయి విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలకు క్రమశిక్షణే బలం

-యూపీఎస్సీ పై విద్యార్థులకు అవగాహన

గోదావరిఖని,ప్రభాతవార్త:



పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర కృషి, క్రమశిక్షణ ఎంతో అవసరమని రామగుండం ఏసీపీ రమేష్ అన్నారు. శారదానగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని విజయాలు సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతోపాటు కళాశాలలో అధ్యాపకులు అందించే సూచనలు పాటించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు.యూపీఎస్సీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ప్రణాళికాబద్ధమైన చదువు ద్వారా విజయాన్ని ఎలా సాధించాలి, సివిల్ సర్వీసుల్లో చేరి సమాజానికి ఏ విధంగా సేవ చేయవచ్చనే అంశాలను వనరుల వ్యక్తి అక్బరుద్దీన్ విద్యార్థులకు వివరించారు. పరీక్ష విధానం, సన్నద్ధతకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ అదనపు సీఈవో మిట్టపల్లి రాజేందర్ మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకుడు నరహరి ఐఏఎస్ జీవిత ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరిస్తూ వారిలో స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యుడు మహేష్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి, ఇతర అతిథులను నిర్వాహకులు సన్మానించారు. డాక్టర్ జి.నుబ్బారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర ప్రజా కార్యాలయంలో బుధవారం గంగాధర మండలం ఆచంపల్లి 4, చిన్న ఆచంపల్లి 1, బూరుగుపల్లి 1, చర్లపల్లి(ఎన్) 1, నారాయణపూర్ 4, లింగంపల్లి 1, గంగాధర 2, మధురనగర్ 3, ర్యాలపల్లి 3, గర్శకుర్తి 5, ఉప్పరమల్యాల 3, లక్ష్మిదేవిపల్లి 2 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి ఇండ్లు లేని వారికి కేటాయిస్తామని పేర్కొన్నారు.చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి



కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చిరుత మంగ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ముద్దం నగేష్, సర్పంచ్ లు వేముల భాస్కర్,చిందం ఆంజనేయులు,బాసవేని శ్రీనివాస్,పడాల భాగ్యలక్ష్మి రాజన్న,ఆరే తేజశ్రీ రాజశేఖర్,గుడి రజిని ప్రవీణ్ రెడ్డి,ధీకొండ బాబలక్ష్మి మధు,ఈటవేని శ్రీనివాస్,దానే అనసూర్య ఓదెలు,సాగి అజయ్ రావు,బైరిశెట్టి సంపత్,వేముల అంజి,దాతు అంజి,ఎగుర్ల మల్లేశం,పెద్దోళ్లరాజేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల ఎస్‌జిఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు

ఈ నెల 10, 11 తేదీలలో

చొప్పదండి,ప్రభాతవార్త: ఈనెల 10,11 వ తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానం లో మండల స్థాయి ఎస్జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడల ఎంపిక పోటీలు నిర్వహిస్తామని మండల యస్. జి ఎఫ్ చైర్మన్, మండల విద్యాధికారి కే జ్యోతి తెలిపారు. ఈరోజు మండల విద్యాధికారి కార్యాలయంలో బుధవారం జరిగిన యస్ జి ఎఫ్ మండల స్థాయి సమావేశంలో ఎస్.జి.ఎఫ్ మండల సెక్రెటరీ కే కృష్ణ మరియు మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈనెల 10వ తేదీన బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో (అండర్ 14 ఇయర్స్, అండర్ 17 ఇయర్స్) విభాగంలో ఈనెల 11వ తేదీన బాలురకు వాలీబాల్ కబడ్డీ, ఖో.ఖో (అండర్ 14 ఇయర్స్, అండర్ 17



ఇయర్స్)విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడల్లో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొనుటకు అవకాశం ఉంది. మిగతా వివరాల కొరకు మండల ఎస్జీఎఫ్ సెక్రటరీ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి ఫిజికల్ డైరెక్టర్ కే కృష్ణను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఎం చంద్రశేఖర్, ఎస్ రాజకుమార్, బి. రాజకుమార్, ఇ స్నేహలత, బి స్వప్న, ఆస్మా, కే విక్రం పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

రామడుగు, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి ని రామడుగు మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీశ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలవేసిఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూప్రజలకష్టాలనుతెలుసుకునేందుకు పాదయాత్రగా పల్లెబాట పట్టి, ప్రజల జీవితాలను దగ్గరగా చూసిన నాయకుడు రాజశేఖర్ రెడ్డిఅనికొనియాడారుఅధికారాన్నిప్రజాసేవకుఒకసాధనంగామలిచి, పేదలు-రైతులు-బడుగుబలహీనవర్గాలజీవితాల్లో భరోసా నింపినప్రజానాయకుడు మహానేత వైయస్రాజశేఖర్,రెడ్డిఅన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి, గోపాల్రావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, జిల్లా



ప్రధాన కార్యదర్శి, పంజాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచులు గుంటి ఓం ప్రకాష్, గుమ్మడి మల్లేశం, మొయిజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరశురామ్ గౌడ్, జవ్వాజి అజయ్, నాయకులు , ప్రజా ప్రతినిధులు,నాయకులు రైతులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బాలుర వసతి గృహంలో సైబర్ జాగృతి దివస్‌పై అవగాహన

గంగాధర,ప్రభాతవార్త :



గంగాధర మండలం లోని మహాత్మా గాంధీ జ్యోతిబాపులే బాలుర వసతి గృహంలో బుధవారం రోజున ఎస్ఐ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ..విద్యార్థులకు డిజిటల్ చెల్లింపులు, డిజిటల్ భద్రత, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, పెట్టుబడి మోసాలపై అవగాహన,సైబర్ నేరగాళ్లు ఫేక్ ఆఫర్లు, భారీ డిస్కౌంట్లు, బహుమతులు, క్యాష్‌బ్యాక్‌ల పేరుతో ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, గుర్తుతెలియని వ్యక్తులు పంపించే క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయవద్దని సూచించారు. అలాగే ఓటీపీ, ఏటీఎం/డెబిట్ కార్డు పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని ఎస్ఐ వంశీకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో గంగాధర పోలీస్ కానిస్టేబుళ్లు కృష్ణ, రాజేందర్, రాజిరెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



రైతు బాంధవుడు పేదల పెన్నిధి వైయస్సార్‌కు ఘన నివాళి

మల్యాల ,ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా, మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సోనియా గుడి వద్ద వైయస్ఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, వైయస్సార్ ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత విద్యుత్ ఫీజు రియంబర్స్మెంట్ 108,104 అంబులెన్స్ ఇందిరమ్మ ఇండ్లు జల యజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నక్క అనిల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరం తిరుపతి, నూక పల్లి, పోతారం సింగిల్ విండో చైర్మన్ లు నేరెళ్ల సతీష్ రెడ్డి, కొల్లూరి గంగాధర్, ఉప సర్పంచ్ కటకం వినయ్, బక్క శెట్టి శ్రీనివాస్, లక్ష్మణాచారి, విండో ఉపాధ్యక్షులు ముద్దం శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సాగర్, నాయకులు ఆనంద రెడ్డి, ముత్యాల నరసింహారెడ్డి, ఎనుస ప్రకాష్ రెడ్డి, నాగులపేట సంజీవ్, కోరే వెంకటేష్, దూస వెంకన్న, గుర్రం చంద్రయ్య, వెంకన్న, బండి రవి గౌడ్, బివి రమణ పాల్గొన్నారు,

రైతు బాంధవుడు మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

రైతు బాంధవుడు దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ శ్రేణులు వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి రాజశేఖర్ రెడ్డి చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ కొట్టే సునిత అశోక్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు,గన్ను శ్రీనివాస్ రెడ్డి, పెద్దేల్లి సురేష్, చొక్కాల తిరుపతి, లింగాల ఆనంద్ నాయకులు, గుర్రం రమేష్ గౌడ్, తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వొళ్ళాల కృష్ణహరీ, మునీగాల సుధాకర్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మునిగాల చందు, సింగిల్ విండో డైరెక్టర్స్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ 1000 రోజుల పాలన,వైఫల్యాలు,మోసాల మయం..

అబద్ధపు హామీలకు వ్యతిరేకంగా ప్లకార్డులతో
బిఆర్ఎస్ నిరసన ర్యాలీ..ర్యాలీలో పాల్గొన్న చల్మెడ

వేములవాడ ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన ప్రజా వ్యతిరేక విధానాలతో, మోసపూరిత హామీలతో సాగుతోందని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆరోపించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేములవాడలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కోరుట్ల బస్‌స్టాండ్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు 420 అడుగుల ప్లెక్సీతో నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు గడిచినా అమలు చేయలేదని విమర్శించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కూడా ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలతో పాటు అన్ని హామీలను వెంటనే అమలు



చేయాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్పర్సన్ మాధవి పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.6.97 లక్షల విలువ గల సీఎంఆర్ చెక్కుల పంపిణీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం
చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల కేంద్రానికి సంబంధించి సీఎంఆర్ (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన రూ.6,97,500 విలువైన చెక్కులను చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం గంగాధర క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.బోయినిపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు ఈ సీఎంఆర్ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఒక్కొక్కరి అవసరానికి అనుగుణంగా మంజూరైన మొత్తాలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేసి, లబ్ధిదారులతో మాట్లాడారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే సత్యం పేర్కొన్నారు. అనారోగ్యం, వైద్య చికిత్స వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.



సీఎంఆర్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సత్యంకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ మార్కెట్ చైర్మెన్ ఎల్లేష్ యాదవ్ , ఫ్యాక్స్ చైర్మన్ దుర్గా రెడ్డి,రమణ రెడ్డి ,మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణు గోపాల్ ,మాడిశెట్టి మునీందర్ ,తిరుపతి రెడ్డి,పురషోతం రెడ్డి ,పులి లక్ష్మీవతిగౌడ్, నుందర్శన్, దేవయ్య, అంజయ్య, ఉపేందర్, కల్లేవల్లి చంద్రయ్య,రజనీకాంత్,ప్రవీణ్ ,జలేందర్ గౌడ్, అతికం చంద్రయ్య గౌడ్ ,తో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ఎంఈఓ మురళి నాయక్



కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:విద్యార్థులు అన్ని రకాల క్రీడలపై గెలుపోటములతో కాకుండా ఆసక్తి పెంచుకోవాలని ఎంఈవో మురళీనాయక్ అన్నారు. మండలంలోని కనగర్తిలో మండలస్థాయి ఎస్జీఎఫ్ క్రీడాపోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు గెలుపోటములతో కాకుండా శారీరక ధారుడ్యానికి, మానసికొల్లాసానికి ఉపయోగ పడుతాయన్నారు. అండర్14.అండర్17 బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, మల్లేశం, శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్పి జిల్లేల రమేష్

చందుర్తి,సెప్టెంబరు02 ప్రభాతవార్త:

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని చందుర్తి ఎస్సై జిల్లేల రమేష్ అన్నారు. బుధవారం చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ జాగృతి దివస్ కార్యక్రమాన్నిజిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీ /యూపీఐ స్కామ్‌లు, ఫిషింగ్ మోసాలు, సోషల్ మీడియా భద్రత, సైబర్ మోసాల నుండి తమను తాము రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, తమ ఓటీపీ , యూపీఐ, పిన్, పాస్‌వర్డ్‌లు, ఇతర వ్యక్తిగత, సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ తెలియజేయవద్దని సూచించారు.సైబర్ మోసానికి గురైన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయడంతో పాటు, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సతీష్, కానిస్టేబుల్ రవి ఉన్నారు.

ఘనంగా దివంగత నేత
వైయస్సార్ వర్ధంతి

ప్రభాత వార్త కోనరావుపేట



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, గ్రామ అధ్యక్షులు ముదం ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, పేదల అభివృద్ధి కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, రెండు రూపాయల రేషన్ బియ్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొట్టె రుక్మిణి చందనగిరి గోపాల్ గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం మండల ఉపాధ్యక్షులు రాస రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాకల ప్రభాకర్ రెడ్డి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు మూదం ప్రదీప్ జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

వైఎస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

వేములవాడ ప్రభాత వార్త:



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేశారని గుర్తుచేశారు. వేములవాడ ప్రాంత అభివృద్ధికి కూడా వైఎస్సార్ హయాంలో నిధులు కేటాయించారని తెలిపారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

వైద్య సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలి

డిఎంహెచ్ఓ ఎంజాల ఆల్ఫ్రెడ్

చందుర్తి: ప్రభాతవార్త



ప్రభుత్వ వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్యాధికారిని. (డి ఎం హెచ్ ఓ) ఎంజెల ఆల్ఫ్రెడ్ అ న్నారు. చందుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని డిఎంహెచ్వో. జిల్లా వైద్యాధికారిని ఏంజెల ఆల్ఫ్రెడ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రతిరోజు వందకు పైగా ఓపి ఉండడంతో వైద్యాధికారి వేణుమాధవ్ ను అభినందించారు. ఆసుపత్రిలో ల్యాబు రక్త పరీక్షల వివరాలను. మందుల పంపిణీ వివరాలను స్వయంగా పరిశీలించారు. మర్రిగడ్డ, మూడ పల్లి సబ్ సెంటర్లో జరుగుతున్న విహెచ్ ఎస్ఎన్ డి కార్యక్రమం. ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ సంపత్. వైద్య అధికారి వేణుమాధవ్. ఆయుష్ వైద్యాధికారిని కృష్ణవేణి.సిహెచ్ఓ శశికళ. హెచ్ ఈ ఓ ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా చందర గిరి ప్రేమ్ కుమార్ నియామకం

బోయిన్ పల్లి ప్రభాత వార్త:



బోయిన్‌పల్లి మండలంలోని అనంతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి ప్రేమ్ కుమార్ ను కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన మండల ఉపాధ్యక్షులుగా నియా మకమైన చంద్రగిరి ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పని చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు , మండల అధ్యక్షులు సువిన్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసినంకనే మళ్ళీ ఓట్ల అడగాలి

మంథనిలో బిఆర్ఎస్ నిరసన

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని ప్రభాతవార్త:రాష్ట్రంలో 420హమీలపై ఎక్కడైనా కేసులు పెట్టాల్సి వస్తే దానిలో మొదటి ముద్దాయి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పై కేసు నమోదు చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వేయి రోజులు గడుస్తున్నా ఇచ్చిన హమీలు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో 420 హామీల ప్లెక్సీ ప్రదర్శన తో నిరసన కార్యక్రమం చేపట్టి, బాకీ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలన్నీ వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వేయి రోజులు గడిచినా ఒక్క హమీ నెరవేర్చని చరిత్ర కాంగ్రెస్ పార్టీదని దుయ్యబట్టారు. గొప్పగా మానీఫెస్టో రాసిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆ మానీఫెస్టోను మర్చిపోయాడని, హమీలు అమలు చేయాలని ప్రశ్నించిన వారిపై పోలీసులతో కేసులు పెట్టిస్తున్నారని అన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం దగా పడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అద్దం పట్టేలా మానీఫెస్టో రూపొందించామని దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గొప్పలు చెప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హమీలు అమలు చేసి తెలంగాణను బంగారు బాటలో నడిపిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. సొంత గ్రామమైన ధన్వాడ ప్రభుత్వ పాఠశాలలో బేంచీలు, ఫ్యాన్లు సౌకర్యాలు లేక ప్రైవేటు స్కూళ్లకు పంపిస్తున్నారని, కనీసం పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని, ఒక బేంచీ వేయించాలని దుద్దిళ్ల కుటుంబం ఏనాడు ఆలోచన చేయాలేదన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టించి జైలు పాలు చేయడమేనా మీ తండ్రి ఆశయాలని ఆయన విమర్శించారు. 420హమీలు కాకుండా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటైనా అమలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. ప్రతి మహిళలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌లు ఇస్తామని, పించన్‌లు పెంచుతామని చెప్పారని, రైతుభరోసా, రైతు కూలీలకు రూ.12వేలు, క్వింటాల్ వడ్లకు బోనస్, గృహజ్యోతి అని చెప్పి ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఏటీఎం కార్డులు చూపించి యువతను, విద్యార్థులను మోసం చేసిన ఘనత దుద్దిళ్లదేనని అన్నారు. ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏది అని అడిగితే కేసులు పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. మంథని ప్రజలు 8 సార్లు ఓట్లు వేసి గెలిపిస్తే మంథనికి అపకీర్తి తీసుకువస్తున్నారని, మానీపెస్టో రాసింది మంథని ఎమ్మెల్యేనా అని రాష్ట్ర ప్రజలంతా నవ్వుకుంటున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎన్ని ఇబ్బందులు పెట్టినా మానీఫెస్టోను ప్రజలకు చూపిస్తామని అన్నారు. మంథని అభివృద్ధి, భవిష్యత్ గురించి ఏనాడు ఆలోచన చేయడం లేదని, రోడ్ల విస్తరణ పేరుతో వ్యాపారాలను రోడ్డున పడేశాడని వాపోయారు. కూల్చీవేతల్లో టౌన్‌లో ఒక న్యాయం రోడ్డు మీద వాళ్లకు ఒక న్యాయం చేస్తున్నారని, పట్టణంలో రోడ్ల విస్తరణ సమయంలో పరిహారం ఇచ్చారని, ఇక్కడ ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. వ్యాపారులు సైతం పరిహారం కోసం ప్రశ్నించకుండా ఉంటున్నారని కాంగ్రెస్ పార్టీ అంటే భయపడుతున్నారని ఆయన అన్నారు. అధికారులు, పోలీసులను వాడుకుని ఎలా భయపెడుతున్నాడో ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలన్నారు. నియోజకవర్గాన్ని అభాసుపాలు చేసిన మంత్రి శ్రీధర్‌బాబు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని, ఆరు గ్యారెంటీలు అమలు చేసిన తర్వాతనే ఓట్లు అడుగాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జడ్పీ మ్యాజిక్ చైర్మన్లక్కు శ్రీ హర్షిని, మున్సిపల్ మాజీ చైర్మన్ పుట్ట శైలజ, టిఆర్ఎస్ నాయకులు కనవేని శ్రీనివాస్, శంకర్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

పత్తి పంటలో అంతర పంటల సాగుపై అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో పత్తి పంటలో అంతర పంటల సాగు సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) పద్ధతులపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం ఉప్పట్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ పత్తి పంటలో అంతర పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, నేల వనరుల సమర్థ వినియోగం, పంటల వైవిధ్యం మరియు చీడపీడల ఉధృతిని తగ్గించడంలో అంతర పంటల పాత్ర గురించి రైతులకు వివరించారు. పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడలను ప్రారంభ దశలోనే గుర్తించడం, పసుపు జిగురు అట్టలు, ఫెరోమోన్ ట్రాప్స్ వంటి పద్ధతులను వినియోగించడం, జీవ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చని



తెలిపారు. అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఏడిఏ అంజనీ మిశ్ర,కేవీకే శాస్త్రవేత్త శ్రీ వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పత్తి పంటలో చీడపీడల నివారణ, అంతర పంటల సాగు సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన కల్పించారు.రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పత్తి పంటలో దిగుబడి పెంచడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారులు సూచించారు.

పేద విద్యార్థులకు ఎన్ ఆర్ ఐ చేయూత

లక్కారం జెడ్పీహెచ్ ఎస్‌లో 5గురు విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

జిల్లా విద్యాధికారి జి శారద చేతుల మీదుగా అందజేత

ముత్తారం,ప్రభాతవార్త: కిలోమీటర్ల దూరం పాఠశాలకు చదువుకునేందుకు కాలినడకన వచ్చే 5గురు విద్యార్థినీలకు ఎన్ ఆర్ ఐ దంపతులు చేయూత అందించారు. ముత్తారం మండలంలోని లక్కారం జడ్పీహెచ్ ఎస్ లో చదువుకుంటున్న విద్యార్థినులు పందిళ్ళ అఖిల, పందిళ్ళ తనుశ్రీ, అబ్దుల్ ఆర్షియా, జెట్టి అనూష, సంఘీ సాత్విక్‌లు సమీప గ్రామాలైన మచ్చుపేట, శుక్రవారం పేట నుండి ప్రతిరోజు నడుచుకుంటూ పాఠశాలకు వస్తుండగా, వారు పడుతున్న ఇబ్బందిని హిందీ టీచర్ కొప్పుల శైలజ గుర్తించారు. వెంటనే ఆమె బంధువులైన ఎన్ ఆర్ ఐ డాక్టర్ ప్రగతి వివేకరావుకు విషయం తెలిపారు. దీంతో స్పందించిన వారు ఐదు సైకిళ్లకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సైకిళ్లను బుధవారం జిల్లా విద్యాధికారి జి.శారద చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ప్రణాళికాబద్ధంగా



చదువుకోవాలని, విద్యార్థులు హైస్కూల్ స్థాయిలోనే నిర్దిష్టమైన గోల్ సెట్టింగ్ కలిగి ఉండాలని, ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. సైకిళ్లు అందించిన దాతలకు జిల్లా విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిప్రసాద్, హెచ్ ఎం సుహాసిని, ఏఏపీసీ చైర్ పర్సన్ సౌజన్య, బేగంపేట స్కూల్ మాథ్స్ టీచర్ రామకిషన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజేశ్వరరావు, మల్లేశం, శైలజ, అరుణ, అశోక్, శ్రీనివాస్, హజీరా, కృష్ణ పాల్గొన్నారు.

నేడు బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో నిరసన

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ పిలుపు మేరకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో వైఫల్యాలను ఎండగడుతూ, వ్యవసాయ విధ్వంసంపై నిరసన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంథని వార్త



ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ అందజేత

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. సింగరేణి రామగుండం3 ఏరియాలో విధులు నిర్వహిస్తున్న వి.పి.వర్గీస్ సెక్యూరిటీ సర్వీస్ కంపెనీకి చెందిన 120 మంది ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి బుధవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పాల్గొని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఐడెంటిటీ కార్డులు, హాస్పిటల్ బుక్స్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది సంస్థ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తమ విధులను అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సంస్థ ఆస్తులను కాపాడాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఐడెంటిటీ కార్డుల ద్వారా సిబ్బందికి అధికారిక గుర్తింపు లభించడం, హాస్పిటల్ బుక్స్ ద్వారా వైద్య సేవలను వినియోగించుకునే అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం. రామచంద్రారెడ్డి, ఎస్పోటు జిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, డివై పి ఎం ఎన్. వంశీధర్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి, వి పి వర్గీస్ కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పిట్ కార్యదర్శులు శ్రీనివాస రాజు, గోపతిరమేష్, కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు మబ్బు శంకర్, బి. కిరణ్ రెడ్డి, ఆకుల వెంకన్న తో పాటు ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి

ఓడేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో

విద్యార్థులకు షూస్ పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఓడేడు సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రజిత ఫౌండేషన్ అధ్యక్షుడు మొగిలి శ్రీను సహకారంతో, గ్రామ సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా షూస్ అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి రజిత ఫౌండేషన్ తరఫున అందిన ఈ సహకారం పట్ల పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, కార్యదర్శి బూర్ల రాజేందర్, వార్డు సభ్యులు కొలుపాక లక్ష్మి, చంద్రయ్య, రత్న, రాజేశ్వరి, ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, జడ్పీహెచ్ ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి తదితరులు పాల్గొన్నారు.



హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ధర్మపురి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. కేటీఆర్ పిలుపు మేరకు ధర్మపురిలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నిరసన, ధర్నాలో ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి తదితర హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. బీ ఆర్ ఎస్ హయాంలో ఉచిత విద్యుత్, సాగునీరు, సంక్షేమ పథకాలు, వైద్య రంగంలో అభివృద్ధి చేపట్టామని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో రూ.1,600 కోట్లతో అభివృద్ధి పనులు చేసి లక్ష ఎకరాలకు సాగునీరు అందించామని అన్నారు.బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసుల వివరాలు, నిలిచిపోయిన అభివృద్ధి పనులపై త్వరలో 'ధర్మపురి చార్జ్‌షీట్' విడుదల చేస్తామని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, ప్రజా సమస్యలపై పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు విఫలం అయ్యాయని పేర్కొంటూ పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల స్థాయి పద్య పఠన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



గొల్లపల్లి, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా తెలుగు భాషా ఫోరం ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పద్య పఠన పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల విద్యాధికారి చెరుకు రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో మండలంలోని 10 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. సీనియర్స్ విభాగంలో గొల్లపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన డి. సహస్ర (8వ తరగతి), మల్లన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్. జస్విక (8వ తరగతి) ప్రథమ స్థానానికి ఎంపికయ్యారు. జూనియర్స్ విభాగంలో గొల్లపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ఎం. గౌతమ్ (7వ తరగతి), మల్లన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శాన్విక (7వ తరగతి) ప్రథమ స్థానానికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవి ప్రకాష్ ,గొల్లపల్లి బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. న్యాయ నిర్ణేతలుగా లక్ష్మి,వేణుగోపాల్ వ్యవహరించారు. పోటీల్లో విజయం సాధించిన, పాల్గొన్న విద్యార్థులను అతిథులు, ఉపాధ్యాయులు అభినందించారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు త్వరలో నిర్వహించనున్న జిల్లా స్థాయి పద్య పఠన పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన లయన్స్ క్లబ్

బొమ్మన కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నేత్ర వైద్య చికిత్స పొందిన బాధితులు పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం ద్వారా 39 మంది నేత్ర చికిత్స కోసం ఆసుపత్రికి తరలివెళ్లగా, విజయవంతంగా చికిత్స చేయించుకుని బుధవారం స్వగ్రామాలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో ఎంతో మంది నిరుపేదలకు ఉచిత నేత్ర చికిత్స అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు.నిరుపేదలకు కంటిచూపు అందించే ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మన కుమార్ తెలిపారు. చికిత్స పొందిన బాధితులు లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ ముసుకు కరుణాకర్ రెడ్డి, కోశాధికారి సట్ట సురేష్, ప్రోగ్రామింగ్ చైర్మన్, ఉపసర్పంచ్ గురిజాల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్,సామాజిక సేవకులు చౌటపల్లి తిరుపతి,సరసాని అనిల్ కుమార్, రాజేశం, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో పద్యపఠన పోటీలు

జిల్లా స్థాయికి ఎస్.ఐశ్వర్య, జి.శ్రీహిత ఎంపిక

పెగడపల్లి, ప్రభాతవార్త:

తెలుగు భాషపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించడంతో పాటు పద్య సాహిత్యం, నైతిక విలువలను అలవర్చేందుకు తెలుగు భాషా ఫోరం, జగిత్యాల ఆధ్వర్యంలో బుధవారం పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పద్యపఠన పోటీలు నిర్వహించారు. పోటీలను మండల విద్యాధికారి ఎం.సులోచన, భాషా ఫోరం కార్యదర్శి డాక్టర్ ఎం.గంగాధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషను నిరక్ష్యం చేయకుండా పద్యాల ద్వారా తెలుగు భాష, సంస్కృతి, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. స్పష్టమైన ఉచ్చారణ, భావయుక్తమైన రాగాలాపనతో పద్యాలు



ఆలపించిన విద్యార్థులను అభినందించారు.పోటీల్లో సీనియర్ విభాగంలో ఎస్.ఐశ్వర్య, జూనియర్ విభాగంలో జి.శ్రీహిత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. న్యాయనిర్ణేతలుగా ఎం.నరేష్, జె.శ్రీనివాస్ వ్యవహరించారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు లచ్చయ్య, లక్ష్మణ్, మునీందర్, రుబీన, రజిత, లింగన్న, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తెలుగు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో విజిజీ రామ్ జీ గ్రామసభలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని పెగడపల్లి, నంచర్ల,లింగాపూర్, నామపూర్ గ్రామాల్లో బుధవారం వివిజీ రామ్ జి గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన పనులు, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై గ్రామసభల్లో చర్చించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి



తీసుకువచ్చారు.గ్రామసభలకు పెగడపల్లి సర్పంచ్ అరుణ శ్రీనివాస్, నంచర్ల సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, లింగాపూర్ సర్పంచ్ కాశెట్టి వీరేశం, నామపూర్ సర్పంచ్ చిర్ర రజితరమణాకర్,కార్యదర్శులు ప్రవీణ్‌కుమార్, పద్మ, తిరుపతి, చింత లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్, రమేష్, దప్పు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఉపసర్పంచులు బత్తుల ప్రదీప్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

9 న మండల స్థాయి క్రీడలు

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 9 నుండి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మం డల విద్యాధికారి మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో పీఈటి, పిడి ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో పాఠశాలల క్రీడల సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తీర్మానించారు. ఈనెల 9న అండర్ 14, అండర్ 17 బాయ్స్ కబడ్డీ, కోకో, వాలీబాల్, 10న అండర్ 14, అండర్ 17 బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, 11న అండర్ 14 అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ అథ్లెటిక్స్ ఈవెంట్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అండర్ 14 లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు 11 2013 నుండి 112010 మధ్య జన్మించిన వారు అర్హులు. అలాగే కబడ్డీ అండర్ 14 బాయ్స్ 51 కేజీలు అండర్ 17 బాయ్స్ అండ్ అండర్ 17 గర్ల్స్ 55 కేజీలు అండర్ 14 గర్ల్స్ 48 కేజీలు ఉండవలెను. ఈ సమావేశంలో మండల కన్వీనర్ జడ్పిహెచ్ఎస్ బుగ్గారం ఫిజికల్ డైరెక్టర్ అరుణ్ కుమార్, కేజీబీవీ మహేశ్వరి, సి ఆర్ పి పురుషోత్తం పాల్గొన్నారు. ఇతర వివరాల కోసం పిడి అరుణ్ కుమార్ ను ఫోన్ నెంబర్ 9492210441 సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పెగడపల్లి, ప్రభాతవార్త:



వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి తిరుపతి పిలుపునిచ్చారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ వైఎస్సార్ రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాలను స్మరించుకున్నారు.కార్యక్రమంలో నాయకులు ఎలగొండ కృష్ణ హరి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, మందపల్లి అంజయ్య, బండారి శ్రీనివాస్, రాజేశం, గోపాల్, చాట్ల విజయభాస్కర్, మ్యాక సుధాకర్ రెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, మల్లేశం, సుంకే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, తల్లులకు అందుతున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజారాం పల్లి సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్ సూచించారు. రాజరాంపల్లి అంగన్వాడీ కేంద్రం లో గురువారం లబ్ధిదారులకు కోడిగుడ్లు, బాలామృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎగుర్ల మహేందర్, వార్డు సభ్యుడు ఇస్లావత్ శేఖర్ నాయక్, ఉపాధ్యాయురాలు రాచర్ల భాగ్య, నాయకుడు నగావత్ తిరుపతి నాయక్, అంగన్వాడీ చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



స్టీరింగ్ రాడ్ విరిగింది

వ్యవసాయ బావి అంచులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

రవాణా శాఖ మంత్రి ఇలాకాలో కాలం చెల్లిన బస్సులు ?

54 మంది ప్రయాణికులు సురక్షితం, స్వల్ప గాయాలు

బస్సు ఫిట్ నెస్ లోపమే ప్రమాదానికి కారణం ?





చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులో జరిగిన భయంకర రోడ్డు ప్రమాదకర ఘటన భయభ్రాంతులకు గురిచేసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హుస్నాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఏపీ 29 జెడ్ 2426 నెంబర్ గల ఆర్టీసీ బస్సు గురువారం సుందరగిరి గ్రామ శివారులోని రోడ్డు కు అతి సమీపంలో ఉన్న వ్యవసాయ బావి లోకి దూసుకెళ్లి బావి అంచు వరకు వెళ్లి ఆగింది.గత కొన్ని నెలలుగా జరుగుతున్న నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా గజి బిజి గా రోడ్డు మారడం ఒక వైపు, మరొక వైపు బస్సు పరిమితికి మించి దాదాపు 57మంది ప్రయాణికులు ఉండటం, ముందు ఎత్తుగా ఉన్న కల్వర్టు పైకి రాగానే బ్రేక్ వేసి స్టీరింగ్ తిప్పే లోపే అది పెద్ద శబ్దంతో విరిగిందని, వెంటనే కంట్రోల్ తప్పి బావి వైపు దూసుకెళ్లినట్లు డ్రైవర్ హరీష్ తెలిపారు.సరిగ్గా బావి అంచు వరకు వెళ్లి ఆగడం తో బస్సులో ఉన్న ప్రయాణీకుల్ని రక్షించగల్గానని డ్రైవర్ అన్నారు.ప్రమాద సమయంలో స్టీరింగ్ సరిగా పనిచేయక పోవడమే ప్రమాదానికి కారణంగా వారు తెలిపారు.ప్రమాద సమయంలో బస్సు వేగం తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారని స్థానికులు తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాకుండా కేవలం స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాద శబ్దం విన్న వెంటనే గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని, ప్రయాణికులను బస్సులో నుంచి బయటకు తీసి ఉపశమనం అందించారు. సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ జంగ శిరీష, పాక్స్ చైర్మన్ రమణారెడ్డి, పోలీసులు, ఆర్టీసీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సు ఫిట్ నెస్ లోపమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. కాలం చెల్లిన బస్సులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్టీసి అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రమాదానికి కారణం అయిన బస్సు ఫిట్నెస్ లోపం ఉన్నదని తెలుసుకున్న ఓ డ్రైవర్ గత రెండు రోజుల ముందే బస్సు డిపో లో వదిలినట్లు సమాచారం. ఒక రవాణా శాఖ మంత్రి ఇలాకాలో ఇలా కాలం చెల్లిన బస్సులను నడపటం పట్ల ప్రజలు, ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత వై.ఎస్.ఆర్‌దే

అంతర్గాం, ప్రభాత వార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీనియర్ నేత ఠాగూర్ అయోధ్య సింగ్ అన్నారు. రామగుండం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో బుధవారం వై. ఎస్. ఆర్. వర్ధంతి సందర్భంగా వై ఎస్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి ఈ మేరకు మాట్లాడారు. వై.ఎస్. ఆర్ ప్రభుత్వ హాయంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, 108 సేవలు, విద్యార్థుల కు ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకాలు చరిత్ర లో నిలిచిపోతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం గా రైతులకు ఉచిత విద్యుత్ అందించి వై ఎస్ ఆర్ రైతులకు అండగా నిలిచారని కొనియాడారు. అదేవిదంగా అంత ర్గాం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సింగం కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ వర్ధంతి ని, ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన సంబురాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు దీటి బాల రాజు, పెండ్యాల మహేష్, ఉరిమెట్ల రాజలింగం, పూదరి సత్తయ్య గౌడ్ లు వై ఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వేర్వేరుగా జరిగిన కార్యక్రమం లో రామగుండం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మడ్డి తిరుపతి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇప్టేకార్ అహ్మద్,ఈదునూరి హరి ప్రసాద్, కార్పొరేటర్లు ఇసంపల్లి అంజులు, సిరిశెట్టి సతీష్ గౌడ్, ధారంగుల కుమార్, సర్పంచ్ లు గాదె స్రవంతి సుధాకర్, ఆరుముల్ల మాధవి మల్లేష్, అంగోతు రవి కుమార్, దారవేణి సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కంటి మసకదృష్టి సమస్యకు జిల్లా ఆసుపత్రిలో విజయవంతమైన లేజర్ చికిత్స

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఐదుగురు రోగులకు వైఏజీ క్యాప్సులోటమీ లేజర్ చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన 5 గురు పేషంట్లు గతంలో కాటరాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్నారు. అనంతరం కంటి లెన్స్ వెనుక భాగంలో ఏర్పడిన మసకదృష్టి సమస్యతో వారు జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిని సంప్రదించారు. వారిని పరీక్షించిన వైద్యులు, నేడు వైఏజీ క్యాప్సులోటమీ అనే ఆధునిక లేజర్ చికిత్సను వారికి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ చికిత్స ద్వారా పేషంట్లకు మసకదృష్టి సమస్యను తొలగించి చూపును మెరుగు పరచడం జరిగింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న వైద్య బృందం ఆప్తమెట్రిస్ట్ శైలజ, అరుణ్ లను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ అభినందించారు. జిల్లా ఆసుపత్రి పెద్దపల్లిలో లాపరోస్కోపీ, యూరాలజీ, వివిధ లేజర్ చికిత్సలు, ఫిస్టులా వంటి అనేక క్లిష్టమైన, ఆధునిక శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ అధునాతన వైద్య సేవలను పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరంలోని 5వ డివిజన్ బొమ్మకల్ రోడ్ నెంబర్ 2లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షలతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్,స్థానిక కార్పొరేటర్ గాదే రూప శ్రీనివాస్ లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పనులను



నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్,అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆవినీతి బట్టబయలు..

-జమ్మికుంట మున్సిపాలిటీ ఉద్యోగి విధుల నుండి టర్మినేట్

-8మందికి 32లక్షల రూపాయల రికవరీకి నోటీసులు..

-మాజీ సర్పంచ్ పొనగంటి ఫిర్యాదుతో..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



జమ్మికుంట మున్సిపాలిటీలో ప్రభుత్వ పరంగా పనిచేసే ఉద్యోగులు ఏళ్ల తరబడి ప్రభుత్వ నిబంధనలను ఉల్లఘించి ఒకే చోట 10-20 ఏళ్లుగా ఉద్యోగాలు నిర్వహిస్తుండడంతో వారికి హద్దు.. అదుపులేకుండా ఇష్టారాజ్యంగా జమ్మికుంట పట్టణాన్ని వారి గుప్పిట్లో పెట్టుకుని కోట్లాది రూపాయల నిధులు కొల్లగొట్టారని చాలా కాలం నుండి పట్టణ ప్రజలు గొంతెత్తి అరుస్తున్న ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదు. పాపం పండింది.. చివరికి ఆనాడు ఈ పట్టణాన్ని గ్రామ సర్పంచ్గా.. నిన్న, మొన్నటి మున్సిపల్ కౌన్సిలర్గా కొనసాగిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొనగంటి మల్లయ్య రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతిధాకారులకు 2024లో ఆదారాలతో యుక్తంగా ఫిర్యాదు చేసారు. ఆలస్యమైన మున్సిపాలిటీలో సూత్రదారి.. పాత్రదారి ప్రభుత్వ పర్మినెంట్ నియామకం ఉత్తర్వులు లేని ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేతిలో పలువురు మున్సిపల్ చైర్మన్లు మారిపోయారు. అంటే ఆయన పవర్ ఎందో వారికి తెలిసింది..? ఎట్టకేలకు రాష్ట్ర మున్సిపల్ అధికారులు బుధవారం ఆ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బోళ్ల సదానందంను విధుల నుండి టర్మినేట్ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఆయనతో పాటు కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు హుజురాబాద్లో మేనేజర్గా పనిచేస్తున్న భూపాల్ రెడ్డి, గజ్వేల్లో పనిచేస్తున్న విమల, మహేశ్వర్ రెడ్డి, మహేష్, జమ్మికుంటలో పనిచేస్తున్న భాస్కర్, నరేష్, సంపత్ల నుండి అక్రమాలకు పాల్పడ్డ 32లక్షల 31వేల 685 రూపాయలు వారం రోజుల్లో రికవరీ చేయవల్సిందిగా మున్సిపల్ కమీషనర్ను ఆధేశించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య 2024లో ఫిర్యాదు చేసిన అనంతరం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు పలు దఫాలుగా జమ్మికుంట మున్సిపాలిటీకి వచ్చి రికార్డులను స్వాధీనం చేసుకుని విచారణ చేసారు. అప్పుడే కొన్ని రికార్డులను వారి వెంట హైద్రాబాద్కు తీసుకువెళ్లారు. విధుల నుండి టర్మినేట్ అయిన బోళ్ల సదానందం 10లక్షల 75వేల 527 రూపాయలు తన ఖాతాకు మళ్లించుకున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ సిడిఎంఏ డైరెక్టర్ శ్రీదేవి చర్యలు తీసుకున్నారు. ఇంక మున్సిపాలిటీలో డిజీల్, సానిటేషన్ అనేక అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిజానిర్దారణ జరిపితే కోట్లాది రూపాయల ప్రజల సొమ్ము రికవరీ అవుతుందని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త

అడ్డువచ్చిన అత్తపైనా దాడి.. పరిస్థితి విషమం

ఎల్లారెడ్డిపేట మండలం పదిరలో దారుణం

ఎల్లారెడ్డిపేట, సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త :రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలో బుధవారం దారుణ ఘటన చోటుచేసుకుంది. కట్టుకున్న భార్యపై భర్త కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హతమార్చాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లపు జ్యోతి (28)పై ఆమె భర్త పల్లపు సురేష్ కత్తితో ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. విచక్షణ కోల్పోయి ఆమె గొంతు, కడుపు భాగాల్లో తీవ్రంగా పొడవడంతో జ్యోతి రక్తపు మడుగులో పడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దాడిని గమనించి అడ్డువచ్చిన అత్త ఎల్లమ్మపైనా నిందితుడు దాడికి పాల్పడటంతో ఆమెకు తీవ్ర కత్తిపోట్లయ్యాయి. స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.భార్యను హతమార్చి, అత్తపై దాడి చేసిన అనంతరం నిందితుడు పల్లపు సురేష్ నేరుగా సిరిసిల్ల పోలీస్ స్టేషన్కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ కలహాలే ఈ హత్యకు కారణమా లేక మరేదైనా వివాదం ఉందా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



నరేందర్ రెడ్డి ఢిల్లీ పర్యటన..

ఏఐసీసీ అధ్యక్షుడు ఖార్గేతో భేటీ..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. వి. నరేందర్ రెడ్డి ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేను మర్యాదపూర్వకంగా కలిశారని ఒక ప్రకటనలో బుధవారం పేర్కొన్నారు.ఈ సందర్భంగా పార్టీ పటిష్టత కోసం అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయని నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లాలో పార్టీ ఆదేశాల మేరకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల వివరాలను ఆయన ఖార్గేకు ఆయన వివరించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య:

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యల తాళలేక ఓ వ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ ॥ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హిందూపురి కాలనీకి చెందిన ముత్యాల ఉమ కుమారుడు భరత్ సింహారెడ్డి (35) గత కొంతకాలంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. అంతేకాకుండా ఇటీవల అతని భార్య కూడా అతడిని విడిచిపెట్టి తన తల్లిగారింటికి వెళ్ళిపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు.ఈ క్రమంలో మనస్తాపం చెందిన భరత్ సింహారెడ్డి ఇంట్లోని బెడ్‌రూమ్‌లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన కుమారుడి మృతిపై ఎటువంటి అనుమానాలు లేవని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుడి తల్లి ముత్యాల ఉమ ॥ టౌన్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

మెడికవర్‌లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

ప్రాణాపాయ స్థితిలో వచ్చిన మహిళను కాపాడిన వైద్యులు

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



మెదడులో రక్తస్రావంతో పాటు అన్యూరిజం కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించిన్నట్లు బుధవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైద్యులు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన 60 ఏళ్ల కూరగాయల వ్యాపారి కౌసల్య ఒక్కసారిగా కుప్పకూలిపోగా, కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే మెడికవర్ ఆస్పత్రికి తరలించాలని సూచించారని అన్నారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆసుపత్రికి చేరుకున్న ఆమెకు వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం, రక్తనాళం గోడ బలహీనపడటంతో ఒక ప్రాంతంలో బెలూన్‌లా ఉబ్బిపోయే పరిస్థితినే అన్యూరిజం ఏర్పడినట్లు నిర్ధారించారని తెలిపారు. అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు వివరించారు. కౌసల్యకు అన్యూరిజం రప్చర్ అయ్యే పరిస్థితిలో అత్యంత క్లిష్టంగా మారిందని, ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదంలో ఉందని తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం, అందుబాటులో ఉన్న ఎమర్జెన్సీ సేవలతో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ చేసి రోగి ప్రాణాలను కాపాడగలిగామని వైద్యులు పేర్కొన్నారు. పేషెంట్ కౌసల్య కుమారుడు మహేష్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డా.రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా హెడ్ డా.వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డా.సత్యనారాయణ, సూపరింటెండెంట్ డా.ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భీమా రక్షణ అవసరం

ఎల్ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగ ప్రసాద్

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :



ప్రతి కుటుంబానికి భీమా రక్షణ అవసరం అని, తప్పకుండా ఎల్ఐసి పాలసీ చేయించుకోవాలని సీనియర్ డివిజనల్ మేనేజర్ శివనాగ ప్రసాద్ అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 70వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఎల్ఐసి కరీంనగర్ డివిజన్, మెడికోవర్ హాస్పిటల్ కలిసి సంయుక్తంగా బుధవారం అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికోవర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, డా.లోకేష్, డా.వేణుగోపాల్, డా.మమత, పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి అవగాహన ర్యాలీ

ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు, అధికారులు ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం నుండి ప్రచార ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ రోడ్డు, ఇందిరా చౌక్ మీదుగా సాగింది. ఇన్సూరెన్స్ కవరేజ్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించే ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఉద్యోగులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర్, సేల్స్ మేనేజర్ హరికృష్ణ, సిఆర్ఎం మేనేజర్ వేణుగోపాల్, ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నాయకులు ప్రభాకర్ రావు, గట్టు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపిన మహానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి (వైఎస్సార్) అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవల ద్వారా నిరుపేద కుటుంబాలకు వైఎస్సార్ ఆపద్బాంధవుడిగా నిలిచారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం పొందారని పేర్కొన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. నాయకుడిగా కాకుండా ప్రజాసేవకుడిగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జెల్ల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శిలు చిర్ర దిలీప్, తడగొండ విజయ్,మండల యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతమ్, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్, సర్పంచులు కొలకని జలంధర్, రామ్‌రెడ్డి గంగాచారి, సుమన్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్ట లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచులు పురంశెట్టి వెంకటేశం, మల్లేశం, మాజీ ఎంపీటీసీలు లంబా లక్ష్మణ్, ప్రవీణ్ గౌడ్, నరేష్ బాబు, తూర్పాటి అంజన్న, గొల్లపల్లి ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా స్థాయి లో రాణించాలి

రామగిరి ప్రభాతవార్త



కోల్ ఇండియా స్థాయి లో రాణించి సింగరేణి కీర్తి పతకాన్ని ఎగురవేయాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ అన్నారు. వర్క్ పిపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా 202627 వార్షిక క్రీడా పోటీలు బుధవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్ క్లబ్ నందు చెస్, క్యారమ్ పోటీలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్యనారాయణ ముఖ్య అతిథులు హాజరై ప్రారంభించి, వార్షిక క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమం లో భాగంగా క్రీడా నిర్వహణకు పెద్దపీట వేస్తూ ఎన్నో వసతులు కల్పిస్తుందని, క్రీడాకారులు ఉత్తమ నైపుణ్యంతో క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని కోల్ ఇండియా పోటీలలో సింగరేణి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు.అనంతరం అన్ని క్రీడల కెప్టెన్ లను పరిచయం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ ఎ.ఉదయ భాస్కర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, ఏరియా క్వాలిటీ విభాగాధిపతి ఎండీ.ఆసిఫ్ యాసిన్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడల సమన్వయకర్త బుర్ల సదానందం, మహిళ రిప్రజెంటివ్ మమత, తో పాటు ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైఎస్ఆర్

కాంగ్రెస్ జిల్లా నాయకులుదాసరి శివ

రామగిరి ప్రభాతవార్త

పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గొప్ప వ్యక్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శివ అన్నారు.రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని స్వర్గీయ శ్రీపాదరావు స్మారక బస్ షెల్టర్ ప్రాంగణంలో బుధవారం డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పేదలకు రూపాయికి కిలో బియ్యం రైతులకు ఉచిత కరెంటు నిరుపేద విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ఆరోగ్యశ్రీలో ఖరీదైన వైద్యం ఉచిత అంబులెన్స్ సేవలు జలయజ్ఞం లాంటి అనేక పథకాలతో వైఎస్సార్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని దాసరి శివ గుర్తు చేశారు.యూత్ కాంగ్రెస్ నేత కెక్కర్ల రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు గర్రెపల్లి ప్రశాంత్ గౌడ్, నేదురు సురేష్, అంకతి కుమార్, సీనియర్ నాయకులు బొంతల సదానందం, బొంతల రమేష్, ఇల్లందుల బాపు, ఇల్లందుల కరుణాకర్, కెక్కర్ల తేజ, ఊదరి రవీందర్, కందుకూరి శ్యామ్, దుర్కి కొమురయ్య, బర్పటి కొమురయ్య, గోవిందుల కొమురయ్య, కైలాస కేదారి, ఇస్మాయిల్, సుద్దాల జేమ్స్, గోవిందుల రాజేందర్, ఇల్లందుల సతీష్, బందారపు భూమయ్య, తాళ్లపల్లి కుమార్, నగునూరి కొమురయ్య, తాళ్లపల్లి అంజయ్య ,బుగ్గ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్న కొమురయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం ఆదివారం పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు కుర్రె చిన్న కొమురయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొట్ట తిరుపతి యాదవ్ అన్నారు. కొమురయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందిగా ఆయన మరణవార్త తెలుసుకున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హుటాహుటిన గ్రామానికి చేరుకొని కొమురయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్న ఆయన పాడె మోశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చు

ముత్తారం ఎస్సై ఎన్. రవికుమార్

కాసార్లగడ్డ బస్టాండ్ వద్ద సైబర్ మోసాలు, గంజాయి రవాణాపై అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని ముత్తారం ఎస్సై ఎన్. రవికుమార్ తెలిపారు. సైబర్ మోసాలు, గంజాయి రవాణాపై ముత్తారం మండల కేంద్రంలోని కాసార్లగడ్డ బస్టాండ్ వద్ద ముత్తారం ఎస్సై ఎన్. రవికుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్.రవికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు లేదా ఇతర కార్యాలయాల సిబ్బంది పేరుతో ఫోన్‌లు చేసి మోసాలకు తెరలేపుతున్నారని వివరించారు. మీ బ్యాంకు ఖాతాకు సంబంధించిన ఓటీపీ, ఏటీఎం కార్డు నంబర్, సీవీవీ నంబర్, పిన్ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, మీ ఖాతా బ్లాక్ అవుతుందని బెదిరిస్తూ ఓటీపీ అడిగితే నమ్మవద్దని, పొరపాటున కూడా ఓటీపీ తెలపవద్దని ప్రజలకు తేల్చిచెప్పారు. ఒకరు ఓటీపీ వెల్లడిస్తే బ్యాంకు ఖాతాలోని నగదు మొత్తం సైబర్ కేటుగాళ్ల చేతికి చిక్కుతుందని హెచ్చరించారు. ఖాతా నుంచి ఎలాంటి సమాచారం లేకుండా డబ్బులు కట్ అయినా, లేదా సైబర్ మోసం జరిగినా ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. అంతేకాకుండా గంజాయిని రవాణా చేసేవారు, విక్రయించేవారు లేదా వినియోగించే వారి సమాచారం తెలిస్తే వెంటనే 1908 నంబర్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని, ఎక్కడా బయటపెట్టబోమని హామీ ఇచ్చారు. పౌరులు ఎప్పుడూ అప్రమత్తతతో ఉంటేనే సైబర్ మోరాలను నియంత్రించగలమని, అనుమానాస్పద అంశాలు ఏవైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సైలు తిరుపతి రెడ్డి, చంద్రమోగిలి, కానిస్టేబుల్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హ్యకథాన్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆధ్వర్యంలో ఈనెల 9, 10 వ తేదీలలో అంతర్గత హ్యకథాన్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇట్టి పోస్టర్ ను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ బి. విష్ణువర్ధన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టీం ను జాతీయస్థాయి హ్యకథాన్ పోటీలకు ఎంపిక చేస్తారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, కన్వీనర్ అండ్ స్పోక్ అజ్మీరా నరహరి, డిపార్ట్మెంట్ సమన్వయకర్తలు, విద్యాసాగర్, శ్రీలత, సంతోష్, మధు, తిరుపతి, శ్రీధర్, మహేందర్ విద్యార్థి సమన్వయకర్తలు నికిత్, తేజ, నిఖిల్, గౌస్ కాజా, మానస, సాయి శరణ్య పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్లపల్లి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిగేలా రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వైయస్సార్ చేసిన సేవలను, ప్రజా సంక్షేమ పథకాలను నేతలు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగెల రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరాళ్ల నర్సింగము,ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పర్శరం,ఆరేపల్లి బాలు, రాములు,సర్పంచ్ సదానందం,చుక్క శేఖర్,బైరివేని రాము,బండి పర్శరం, బాలసాని శ్రీనివాస్, భాను,హారిక,మిరాల శ్రీనివాస్,జూపల్లి రాజేశ్వరరావు, చందు,మల్లేశం,సందీప్, జలందర్ రెడ్డి,ప్రశాంత్, చోటు,గణేష్,భారత్, తిరుపతి,శ్యామ్,కిషన్,గణేష్,రాజిరెడ్డి,చందు,యోగి తదితరులు పాల్గొన్నారు

తనయుని జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రైతు జక్కుల ఆశాలు పెద్ద కుమారుడు జక్కుల సతీష్ గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. కుమారుడి మృతితో తీవ్ర మనోవేదనకు గురైన కుటుంబ సభ్యులు, అతని జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకునేందుకు తమ పంట పొలంలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో సతీష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.బుధవారం సతీష్ సంవత్సరికం సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్‌ను తలచుకుని కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంమయ్యారు. కుమారుడిపై తమకున్న ప్రేమ, అనుబంధానికి గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీ రావు, ఉప సర్పంచ్ భాద్రపు ప్రవళిక ప్రశాంత్, సందవేన కుమార్, బోగి సతీష్, మేకల రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో తాగునీటి సమస్య లేకుండా చూస్తా

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్



మంథని ప్రభాతవార్త:మంథని మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ప్రజల నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు . బుధవారం మద్దని పట్టణంలోని అంబేద్కర్ నగర్లో ఆయన బోర్వెల్ ను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి పాలకవర్గ సభ్యులు ప్రతిక్షణం అందుబాటులో ఉంటారని అన్నారు.ప్రజలు తమ సమస్యలను పాలకవర్గ సభ్యుల దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ తో పాటు స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్స్ స్కీం బీసీ మహిళల నుండి దరఖాస్తుల స్వీకరణ

ఈ నెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలి

ఎంపీడీవో శైలజ రాణి

రామగిరి ప్రభాతవార్త



ప్రభుత్వ కల్పించిన ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్స్ స్కీం బీసీ మహిళల నుండి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో శైలజ రాణి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. కావలసిన పత్రాలు, ఆహార భద్రత కార్డు , లేదా ఇన్కమ్ సర్టిఫికేటు,బీసీ కుల ధ్రువీకరణ సర్టిఫికేట్,ఆధార్ కార్డు, కనీసం ఐదవ తరగతి చదువుకొని ఉండాలని కావున 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల లోపు బిసి మహిళలు, ఇంటికి ఒక యూనిట్ మాత్రమే ఈ నెల 15 తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో సూచించారు.

పేద విద్యార్థులకు ఎన్ ఆర్ ఐ చేయూత

లక్కారం జెడ్పీహెచ్ ఎస్‌లో 5గురు విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

జిల్లా విద్యాధికారి జి శారద చేతుల మీదుగా అందజేత



ముత్తారం, ప్రభాతవార్త: కిలోమీటర్ల దూరం పాఠశాలకు చదువుకునేందుకు కాలినడకన వచ్చే 5గురు విద్యార్థినీలకు ఎన్ ఆర్ ఐ దంపతులు చేయూత అందించారు. ముత్తారం మండలంలోని లక్కారం జడ్పీహెచ్ ఎస్ లో చదువుకుంటున్న విద్యార్థినులు పందిళ్ళ అఖిల, పందిళ్ళ తనుశ్రీ, అబ్దుల్ ఆర్షియా, జెట్టి అనూష, సంఘీ సాత్వికలు సమీప గ్రామాలైన మచ్చుపేట, శుక్రవారం పేట నుండి ప్రతిరోజు నడుచుకుంటూ పాఠశాలకు వస్తుండగా, వారు పడుతున్న ఇబ్బందిని హిందీ టీచర్ కొప్పుల శైలజ గుర్తించారు. వెంటనే ఆమె బంధువులైన ఎన్ ఆర్ ఐ డాక్టర్ ప్రగతి వివేకరావుకు విషయం తెలిపారు. దీంతో స్పందించిన వారు ఐదు సైకిళ్లకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సైకిళ్లను బుధవారం జిల్లా విద్యాధికారి జి.శారద చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని, విద్యార్థులు హైస్కూల్ స్థాయిలోనే నిర్దిష్టమైన గోల్ సెట్టింగ్ కలిగి ఉండాలని, ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పేర్కొన్నారు. సైకిళ్లు అందించిన దాతలకు జిల్లా విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిప్రసాద్, హెచ్ ఎం సుహాసిని, ఏఏపీసీ చైర్ పర్సన్ సౌజన్య, బేగంపేట స్కూల్ మాథ్స్ టీచర్ రామకిషన్‌రావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజేశ్వరరావు, మల్లేశం, శైలజ, అరుణ, అశోక్, శ్రీనివాస్, హజీరా, కృష్ణ పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెలరాజు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గజ్జెల రాజు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు,కౌంటర్ రింగురోడ్డు,రుణమాఫీ,ఫీజు రీయింబర్స్ మెంట్,ఆరోగ్య శ్రీ,వంటి సంక్షేమ పథకాలతో చెరగని ముద్ర వేసిన నాయకుడనీ,అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల మహేష్, ఎన్ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను కుమార్,యూత్ మండల అధ్యక్షులు రంజనినరేష్,సీనియర్ నాయకులు ఎదునూరి భాను చందర్,తలారి నర్సయ్య,కొప్పు రమేష్, దుద్దెడ భాను,బండారి సాయి,సురేష్,దేవయ్య,దేవరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన మహానేత వైఎస్సార్ అని అన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఈ నెల 6,7,8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక పంక్షన్ హాల్ లో జరిగే ఏ ఐ టీ యు సీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలనీ సీపీఐ జిల్లా కార్యదర్శి సుదర్శన్ కోరారు.మండలములోని పొత్తూరు గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశములో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఇల్లంతకుంట సిపిఐ మండల నాయకులు శ్రావనపెల్లి మల్లేశం,మదు, భూంపెల్లి భూంరెడ్డి,గుంటి మొండయ్య, తిరుపతి,కదురు మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ వర్ధంతి వేడుకలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ముస్కానిపేట గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ రాజు,ప్యాక్స్ డైరెక్టర్ ఒగ్గు రమేష్,మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, నాయకులు చిట్టి ప్రదీప్ రెడ్డి,యువజన కాంగ్రెస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఎర్రోజు సంతోష్ కుమార్,యువజన సంఘాల అధ్యక్షులు రేగుల కార్తీక్,వార్డు సభ్యులు చేరాల వంశీకృష్ణ గారు,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు తుమ్మ బాలు,యువజన కాంగ్రెస్ నాయకులు ఒగ్గు మధు,ఈదుల రమేష్,యాస నిఖిల్,మామిడి నాగరాజు, మామిడి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడిలో....కంప్యూటర్ తరగతులు ప్రారంభం

ఇంటర్నెట్ సదుపాయం కల్పించిన చైర్మన్

చిగురుమామిడి, ప్రభాత వార్త :





చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రాథమిక పాఠశాల లో బుధవారం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, గ్రామ సర్పంచ్ జంగ శిరీష, విద్యాధికారి జయప్రద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాం కలిసి ప్రభుత్వం మంజూరు చేసిన కంప్యూటర్ తరగతులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను రక్షించుకోవాలని, విద్యార్థుల సంఖ్యను సైతం పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు యూనిఫారంలు పంపిణీ చేశారు. ప్రస్తుత పాఠశాల విద్యార్థుల సంఖ్య 81గా ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆ సంఖ్యను 100కు పెంచే విధంగా అందరూ కలిసి కట్టుగా శ్రమించాలని సూచనలు చేశారు. మంజూరు కాబడిన మూడు కంప్యూటర్లకు కావాల్సిన ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తున్నట్లు, దానికి కావల్సిన ఖర్చు తాను భరిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలో కోండ్ర శంకరమ్మ కు చెందిన ఇంటికి ప్రమాదవశాత్తు నిప్పంటుకొని సుమారుగా రూ.3 లక్షల రూపాయల నగదు, విలువగల వస్తువులు కాలిపోయాయి. బుధవారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ , రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాదవశాత్తు కాలిపోయిన ఇల్లును పరిశీలించారు. బాధితురాలు శంకరమ్మ కుటుంబానికి తాము అండగా ఉంటామని కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు రూ. 5వేలు నగదును మాజీ ఎమ్మెల్యే, జివిఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు శాతరావు యాదగిరి, పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో సీఎం ఫోటో ఏదీ...?

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ఫైర్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేని కేసీఆర్ సర్కార్ నాయకులు.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధర్నాలకు దిగడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీరుపై పలు విమర్శలు గుప్పించారు.ప్రభుత్వ భవనమైన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమనే కనీస అవగాహన ఎమ్మెల్యేకు లేదా అని ప్రశ్నించారు. క్యాంపు కార్యాలయంలో ప్రోటోకాల్ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను వెంటనే ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ శ్రేణులే స్వయంగా వెళ్లి సీఎం ఫోటోను పెడతారని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే వెయ్యి కోట్లతో హుజురాబాద్‌ను అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన కౌశిక్ రెడ్డి.. ఆ నిధులను ఎందుకు తీసుకురాలేదో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

జమ్మికుంటలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త;



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడుసుంకరి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి మరణం రెండు రాష్ట్రా ప్రజలకు తీరని లోటుని అన్నారు. ప్రజలకు ఆరోగ్యశ్రీ 108 104 ఉచిత కరెంటు ఇందిరమ్మ ఇండ్లు అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు విజయవంతం చేసినటువంటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కి జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన ఘన నివాళులర్పించి వారు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. వారు లేకపోయినా వారి సేవలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య జిల్లా కార్యదర్శి పొనగంటి రవీందర్ పొనగంటి మల్లయ్య కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు చందరాజు, ఒగ్గు రమేష్, కుతాడి తిరుపతి, ఎగిత అశోక్, పొనగంటి విష్ణు , మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, పాత ప్రసాద్, శీలం అశోక్, యండి సజ్జు, పంజాల అజయ్, పోతుల శ్రీనివాస్, మరెపల్లి అజయ్, మెట్టు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మానకొండూరు మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన నల్లగొండ తిరుపతి గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు రామ చంద్రరావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో వరుసగా రెండవసారిగా బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గుండామల్లేష్ గౌడ్, జిల్లా నాయకులకు, కుల బంధువులకు రుణపడి ఉంటానని , గౌడ కులస్తుల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల రాముల గౌడ్, గౌడ విద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోపగోని నవీన్ గౌడ్, తాళ్ల పెళ్లి సంధ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నేత్రదాత బూరుగుపల్లి కిరణ్ సంస్మరణ సభ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



బుధవారం రోజున సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరినరహరి ఆధ్వర్యంలో నేత్రదాత బూరుగుపల్లి కిరణ్ (45) సంస్మరణ సభ.కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలోసంస్మరణ సభను వారి నివాసంలో సదాశయఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయనకుటుంబసభ్యులందరికి అభినందనలు తెలిపారు.బూరుగుపల్లి కిరణ్ తేదీ 23826 రోజున అనారోగ్యంతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు.ఈ సందర్భంగా సంస్కరణ సభకు వచ్చిన బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అధ్యక్షులు మచ్చగిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్) నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు.ఈ సందర్భంగా భార్య శారద, కుమారుడు వివేక్, కూతురు రాజా హర్షిని కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్త్యాల జగదీశ్వర్ చిదురాల శ్రీనివాస్,వంగల రమేష్,క్యాతం రవి (ఆర్.ఎం.పి), ఈ. సమ్మయ్య,వరంగంటి సదానందం,బూరుగుపల్లి రాము,సాగర్, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓబులాపూర్‌లో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసిన సర్పంచ్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం లోని ఓబులాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత ఏకరూప దుస్తులు, షూలు,బ్యాగులను బుధవారం గ్రామ సర్పంచ్ గ్యాదం కుమార్ పంపిణీ చేశారు,పాఠశాల కు వెళ్లే ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను,డ్రెస్సు లు,బ్యాగులు,వసతి గృహ విద్యార్థులకు అదనంగా కార్పెట్ లను కూడా సమకూర్చుతున్నట్లు సర్పంచ్ తెలిపారు, కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటాచారి,ఉప సర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు అంజయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు,



కమలాపూర్‌లో ఘనంగా పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలు





కమలాపూర్: ప్రభాత వార్త.

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ 55వ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా శివారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా కమలాపూర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు, అనంతరం అంగన్ వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మానవతా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఎం.డి. జయావుద్దీన్ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని జనసేన నాయకులు పరామర్శించారు. ఆయన భార్య, ఇద్దరు పిల్లల పేరు మీద రూ. 20 వేల విలువైన పోస్టాఫీస్ బాండ్లను అందజేసి అండగా నిలిచారు.అనంతరం చల్లా శివారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని, జయావుద్దీన్ కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన పిల్లల భవిష్యత్తుకు పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని,భవిష్యత్తులో కార్యకర్తలకు ఇన్సూ రెన్స్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో జనసేన పార్టీ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గట్టు నారాయణ గౌడ్, పల్లె మహేష్ గౌడ్, దేవి శ్రీనివాస్, జిల్లాల మహేష్, కుసుంబ శివాజీ, కాటం తిరుపతి, వెనిశెట్టి శివకుమార్, ఈదునూరి రాజమౌళి, నూక రమేష్,ఎలగందుల పవన్, రాజేందర్, సిద్ధు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులకు సరఫరా చేసిన ఉచిత బ్యాగులు, బూట్లు ను బుధవారం మల్యాల కాలేజీలో విద్యార్థులకు అందజేశారు, కార్యక్రమానికి హాజరైన నోడల్ అధికారి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలో ఉత్తమ ఫలితాలతో విద్యాభివృద్ధి చెందుటకై ప్రభుత్వం అందిస్తున్న నోటుబుక్కులు బ్యాగులు షూస్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు, క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు, కార్యక్రమంలో సర్పంచ్ జయ, కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ తోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు,

వేయి రోజుల ప్రజా పాలనపై సంబరాలు

చొప్పదండి,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వేయి రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఇలా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, సీట్లను పంచిపెట్టి సంబరాలను జరిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరితా శ్రీనివాస్, వైస్ చైర్మన్ పేరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్నూరి అనూష శ్యాంసుందర్, వలుగొత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మునిగాళ్ళ చందు, మునిగాల సుధాకర్, మునిగాల రాజేందర్, గుర్రం రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మచ్చ రమేష్, పెద్ది రాజేందర్, ఆకుల సురేష్, సత్తు శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

డిజిటల్ పంట సర్వే నమోదుపై రైతులకి అవగాహన

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రస్తుత వానాకాలంలో ప్రభుత్వం సూచించిన 7సన్న వరి రకాలు బిపిటి 5204, కె ఎన్ ఎం1638, ఆర్ ఎన్ ఆర్ 15048, కె ఎన్ ఎం7715,డబ్ల్యూ జి ఎల్44,హెచ్ ఎం టి, సోనా, జైశ్రీరామ్ స్వంత విత్తనం వేసుకున్న రైతులు ఏ ఈ ఓల ద్వారా నమోదు చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి మమత కోరారు. వెదురుగట్ట గ్రామములో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభుత్వం సూచించిన 7రకాల సన్న రకం వరి విత్తనం సాగు నమోదుకు కాంపెయిన్ చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు తమ సొంత విత్తనం వేసుకున్న రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రం నింపి సంతకం చేసి తమ ఏఈఓ కు అందించాలని కోరారు. ఇంతకు ముందు ప్రైవేటు విత్తన డీలర్ల వద్ద విత్తనము తీసుకుని నమోదు చేయించుకుని ఉంటే ఎ ఇ ఒ వద్ద నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు రైతులు గమనించాలన్నారు. డిజిటల్ పంట సర్వే నమోదు వాలంటీర్ ద్వారా చేస్తున్నారు. సర్వే రైతు పొలం వద్దకు వచ్చినపుడు విత్తన రకం, పంట వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని కోరారు. ఎరువుల యాప్ ఎఫ్ ఎఫ్ ఎస్ పై ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పించారు. సేద్యపు నీటి కుంట (ఫార్మ్ పాండ్) గూర్చి వివరించారు. సమావేశంలో వెదురుగట్ట ఉపసర్పంచ్ లీ. సమత, లీతివీ మమత, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్

మానకొండూర్, ప్రభాతవార్త:



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మానకొండూరు మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన నల్లగొండ తిరుపతి గౌడ్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు రామ చంద్రరావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నల్లగొండ తిరుపతి గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో వరుసగా రెండవసారిగా బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గుండామల్లేష్ గౌడ్, జిల్లా నాయకులకు, కుల బంధువులకు రుణపడి ఉంటానని , గౌడ కులస్తుల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మల్యాల రాముల గౌడ్, గౌడ విద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోపగోని నవీన్ గౌడ్, తాళ్ల పెళ్లి సంధ్య గౌడ్,గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నేత్రదాత బూరుగుపల్లి కిరణ్ సంస్మరణ సభ

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



బుధవారం రోజున సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరినరహరి ఆధ్వర్యంలో నేత్రదాత బూరుగుపల్లి కిరణ్ (45) సంస్మరణ సభ.కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలోసంస్మరణ సభను వారి నివాసంలో సదాశయఫౌండేషన్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి ఆయనకుటుంబసభ్యులందరికి అభినందనలు తెలిపారు.బూరుగుపల్లి కిరణ్ తేదీ 23826 రోజున అనారోగ్యంతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు.ఈ సందర్భంగా సంస్కరణ సభకు వచ్చిన బంధుమిత్రులకు శ్రేయోభిలాషులకు అధ్యక్షులు మచ్చగిరి నరహరి, గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్) నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించినారు.ఈ సందర్భంగా భార్య శారద, కుమారుడు వివేక్, కూతురు రాజా హర్షిని కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు.ముస్యాల జగదీశ్వర్ చిదురాల శ్రీనివాస్,వంగల రమేష్,క్యాతం రవి (ఆర్.ఎం.పి), ఈ. సమ్మయ్య,వరంగంటి సదానందం,బూరుగుపల్లి రాము,సాగర్, యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో జీవాల మేత వనరులకు ఇబ్బందులు లేకుండా చెయ్యాలి

చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని పెద్ద కుర్మపల్లి లో ప్రభుత్వ భూమిలో మేత కోసం నీడ కోసం ఏర్పాటు చేసుకున్న గొర్ల పాకలను తొలగించడం జరిగిందని బుధవారం పెద్ద కుర్మపల్లి లో పర్యటించిన గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొర్రెల పాకలను తొలగించడం అన్యాయం అని జీవాల కు మేత వనరులు పెంపొందించాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందని నేటి పరిస్థితుల్లో మేత కోసం గొర్ల కాపరుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చినటువంటి 559 జీవో ప్రకారం ప్రభుత్వ బీడు భూములు, కొండలు వినియోగించుకునే అవకాశం గొర్రెల కాపరుల కు ఉందని గొర్ల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. నేటి జీవన శైలి లో తినే ప్రతి పదార్థం లో మందుల ప్రభావం తో జీవుల మనుగడకు ప్రమాదకరం గా మారిందని జీవామృతం లాంటి పశువుల ఎరువు పంట సారాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గొర్రెల పెంపకాన్ని ప్రశ్నార్థకంగా చేసే పనులు ఎవరైనా మానుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఎక్కడ గొర్ల కాపరుల కు అన్యాయం జరిగిన ఉపేక్షించేది లేదని తెలిపారు. ఫెడరేషన్ చైర్మన్ కే సరిత తిరుపతయ్య లు ప్రత్యేక చొరవ తీసుకుని బాదితుల పక్షాన నిలిచారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్, మండల రెవెన్యూ అధికారి లతో మాట్లాడి గొర్ల కాపరులకు భూములు అప్పగించి న్యాయం చేస్తానని తెలిపారు. అనంతరం మండలం తాసీల్దార్ ను కలిసి సమస్యను వివరించి తగు న్యాయం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. పెద్ద కుర్మపల్లి సహకార సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా యూనియన్ డైరెక్టర్ లు కాల్వ సురేష్ యాదవ్, దాడి సదయ్య యాదవ్, దానే ఒదేలు కురుమ,జిల్లేల్ల పర్షరాములు యాదవ్, అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షులు రాపెల్లి అయిలయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ సుగుణ దామోదర రెడ్డి, మాజీ డైరెక్టర్ గుంటి మల్లయ్య కురుమ, సహకార సంఘం గ్రామ అధ్యక్షులు కూకట్ల అశోక్, చిగుర్ల తిరుపతి, స్వరప, కడారి అంజయ్య, బైకాని రాజు, తొట్ల గంగయ్య, కుకట్ల ఓదేలు, నంగి రవి, పెద్ది అంజి, కడారి శంకర్, కూకట్ల కొమురయ్య, నంగి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో ఘనంగా మొక్కల పంపిణీ కార్యక్రమం

చొప్పదండి,ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా పట్టణ ప్రజలు ముందుకు సాగాలని మున్సిపాల్ చైర్ పర్సన్ వడ్డూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మున్సిపాలిటీ 13వ వార్డులో కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ పెరమండ్ల మానస గంగయ్యతో కలిసి వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా వార్డును మరింత పచ్చగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దవచ్చని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.మొక్క నాటుదాం పచ్చదనాన్ని పెంచుదాం భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దాం అని ప్రజలకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం సుజిత్ రెడ్డి, కొట్టె అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్డూరి అనూష శ్యాంసుందర్, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, నెల్లిపుష్పలత, సైన్న రవి, అర్ధవెల్లి శ్రీనివాస్, కర్ణాకర్ వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఎక్సలెంట్ స్కూల్‌పై సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని ఎక్సలెంట్ స్కూల్ పై విద్యార్థి వివరాలకై తండ్రి విజయ్ కుమార్ సమాచార హక్కు చట్టం కింద బుధవారం చొప్పదండి మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేశారు. విద్యార్థికి సంబంధించిన 2023, 24 2024 25, 2025 26 కు సంబంధించిన యు డి ఐ ఎస్ ఈ వివరాలు ఇవ్వాలని, పాఠశాలలోని సిబ్బంది ముఖ్యంగా ఉపాధ్యాయుల వివరాలు, పాఠశాల లీజు అగ్రిమెంట్, మోలిక వసతుల వివరాలు గురించి కోరుతూ విజయ్ కుమార్ దరఖాస్తు చేశారు.

సన్న వడ్ల రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

ఓదెల,ప్రభాతవార్త:

ప్రభుత్వం బోనస్ ప్రకటించిన7రకాల సన్న వడ్లను సాగు చేసిన రైతులు బోనస్ డబ్బులు పొందేందుకు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఓదెల వ్యవసాయ శాఖ అధికారి బి భాస్కర్ సూచించారు.సన్న వడ్ల విత్తనాలు కొనుగోలు చేసిన సంబంధిత దుకాణాల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. స్వంత విత్తనాలను ఉపయోగించిన రైతులు, ఇతర రైతుల నుంచి లేదా ప్లాంట్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ తీసుకుని ఓదెల రైతు వేదికకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి

సింగరేణి ఉద్యోగులకు సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి సూచించారు. గోదావరిఖని వి.టి.సి.లో సింగరేణి సూపర్‌వైజర్లు, ఉద్యోగులకు సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సోషల్ మీడియా వినియోగం, సమాజంలో ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యంపై దుష్ప్రభావాలు తదితర అంశాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతజూ!! గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఎవరితోనూ ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు సమాచారం, అభ్యంతరకరమైన లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులను షేర్ చేయకుండా జాగ్రత్త వహించాలని వివరించారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వి.టి.సి. ఇన్‌చార్జి మాధవరెడ్డి, పోలీస్ సిబ్బంది, సింగరేణి సంస్థకు చెందిన సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.



రైతు బాంధవుడు మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

చొప్పదండి విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతు బాంధవుడు దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ శ్రేణులు వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందాలని ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి రాజశేఖర్ రెడ్డి చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డూరి సరిత శ్రీనివాస్, డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్ మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ కొట్టే సునిత అశోక్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్, పిట్టల వెంకటేష్, వడ్డూరి అనుష శ్యామ్ సుందర్, కనుమల్ల రాజశేఖర్ వివిధ గ్రామాల సర్పంచులు,గన్ను శ్రీనివాస్ రెడ్డి, పెద్దేల్లి సురేష్, చొక్కాల తిరుపతి, లింగాల ఆనంద్ నాయకులు, గుర్రం రమేష్ గౌడ్, తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వొళ్ళాల కృష్ణహరీ, మునీగాల సుధాకర్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, మునిగాల చందు, సింగిల్ విండో డైరెక్టర్స్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ఘనంగా దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు ఘనంగా జరిపించారు. బిజెపి మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ నేతృత్వంలో పెద్దపల్లి రూరల్ మండలంలోని దేవునిపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ నంబులాద్రి నరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జండా చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, అక్కడి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే మాతా శిశు ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి పెద్దపల్లి మండల అధ్యక్షులు, సర్పంచ్ వేల్పుల రమేష్, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ ప్రదీప్ కుమార్ ఎల్లప్పుడూ అందరికీ మార్గదర్శిగా నిలుస్తారని కొనియాడారు. జాతీయ భావంతో విద్యార్థి దశ నుండే విద్యారంగ సమస్యలపై గళం వినిపించిన ఆయన, 1997లో తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం కావాలని రైతులు, విద్యార్థుల కోసం బాసర నుంచి శ్రీశైలం వరకు తెలంగాణ సస్యశ్యామలం యాత్ర చేపట్టి ప్రజల ప్రశంసలు అందుకున్న అసలైన తెలంగాణ ఉద్యమ నాయకుడని ప్రశంసించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శిగా, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించడమే కాకుండా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ఎంతో మంది సాధారణ కార్యకర్తలను అసాధారణ నాయకులుగా తీర్చిదిద్దిన గొప్ప యువ నాయకుడని, యువతకు ఆయన ఎప్పుడూ స్ఫూర్తిదాత అని పేర్కొన్నారు. ప్రదీప్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తేవాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంగెడ రాజేశ్వర్ రావు, మేకల శ్రీనివాస్, పోల్సనీ సంపత్ రావు, కావేటి రాజగోపాల్, ఈర్ల శంకర్, వొల్లె తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, రాజం మహంతి కృష్ణ, మండల అధ్యక్షులు సంపత్, శ్రీనివాస్, జాపతి రాజేష్, గుడ్ల సతీష్, బొడ్డుపల్లి అంజి, బోలవేణ సురేందర్, సుబ్బు, మల్లయ్య, శీలరపు మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, మామిడి ఉమేష్, పడాల శ్రీధర్, అంజిబాబు, తాళ్ల లక్ష్మణ్, కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నియంత్రణ, హెచ్ఐవీ నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం, హెచ్ఐవీ నివారణపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, క్షయ నిర్మూలన లక్ష్యంగా ప్రతి గ్రామంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. క్షయ వ్యాధి ప్రధాన లక్షణాలు, వాటిని గుర్తించే విధానం, అవసరమైన పరీక్షలు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి అందించే చికిత్స పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని సకాలంలో గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన ప్రతి ఒక్కరికి పూర్తి స్థాయిలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా హెచ్ఐవీ పరంగా అధిక ప్రమాదం ఉన్న జిల్లాగా ఉన్నందున హెచ్ఐవీ నివారణ, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడంలో ఎవరూ సిగ్గుపడాల్సిన అవసరం లేదని, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని గుర్తించి సకాలంలో వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. మత్తు పదార్థాలను ఇంజెక్షన్ ద్వారా తీసుకునే సమయంలో ఒకే సూది, సిరంజిని పలువురు ఉపయోగించే వారు, ఒకేసారి ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది భాగస్వాములతో లైంగిక సంబంధాలు కలిగి ఉన్నవారు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అధిక ప్రమాద వర్గాలను గుర్తించి వారికి గోప్యతతో పరీక్షలు, కౌన్సెలింగ్, అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో హెచ్ఐవీ వ్యాధి వ్యాప్తి, నివారణ, పరీక్షలు, చికిత్స పై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. హెచ్ఐవీపై ఉన్న అపోహలు, భయాలను తొలగించేలా శాస్త్రీయ అవగాహన కల్పించాలని, ప్రజలు స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. క్షయ, హెచ్ఐవీ నివారణ కార్యక్రమాల్లో సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవిత్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకొని శ్రీశైల జగద్గురుకు మాస్టర్ ప్లాన్ ను వివరించిన .ప్రభుత్వ విప్

ఓదెల,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన అధికారులతో కలిసి ఆలయ నిర్మాణాలు, అభివృద్ధి పనులను పరిశీలించారు.తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద దేవాలయాల్లో ఒకటైన జిల్లా పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా శ్రీశైలం ఆలయ నిర్మాణ నమూనాలు, ప్రత్యేక ఆకర్షణలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించినట్లు విజయరమణ రావు తెలిపారు శ్రీశైలం క్షేత్రం ఎంతో విశిష్టమైన జ్యోతిర్లింగ క్షేత్రమని, స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఓదెల మల్లన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించామని, శ్రీశైలం ఆలయ నమూనాలను పరిశీలించి వాటికి అనుగుణంగా అవసరమైన అనుమతులు పొంది ఓదెల మల్లన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరంఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణంలో తెలంగాణ దేవాలయ శాఖ స్థపతి వల్లినయాగన్ తో కలిసి శ్రీశైల జగద్గురు డా. చెన్న సిద్దరామ పండితారాధ్య భగవత్పదులు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఓదెల మల్లన్న ఆలయం యొక్క మాస్టర్ ప్లాన్ను క్షుణ్ణంగా వివరించిన ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావు తదుపరి శ్రీశైల జగద్గురు డా. చెన్న సిద్దరామ పండితారాధ్య భగవత్పదులు ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే విజయరమణ రావును ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ ఈ.వో బి సదయ్య ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, తిరుపతి రెడ్డి అర్చక బృందం సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.



మహిళా నాయకురాలిని అవమానించిన కానిస్టేబుల్‌పై చట్టపరమైన కేసు నమోదు చేయాలి

టీ ఆర్ ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సేలెంద్ర కొమురయ్య యాదవ్ పెద్దపల్లి రూరల్ పోలీసులకు టీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఫిర్యాదు



పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు, మహిళా నాయకురాలు కె. కవితపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు ప్రచారం చేసిన పోలీస్ కానిస్టేబుల్ కె.అనిల్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని టీ ఆర్ ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సేలెంద్ర కొమురయ్య యాదవ్ డిమాండ్ చేశారు. టీ ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సేలెంద్ర కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓ మధుకర్‌ను కలిసి లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించారు. ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలలో కల్వకుంట్ల కవితను కించపరిచేలా అసభ్యకర పోస్టులు సృష్టించి వైరల్ చేశారని ఫిర్యాదులో వెల్లడించారు. మహిళా నాయకురాలి పరువుకు భంగం కలిగించిన నిందితుడిపై తక్షణమే కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు, యూ ఆర్ ఎల్‌లు, అకౌంట్ వివరాలు అలాగే ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరుస్తూ, అవసరమైన ఎలక్ట్రానిక్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు తరలించాలని కోరారు. నిందితుడు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నందున ఉన్నతాధికారులు స్పందించి శాఖాపరమైన విచారణ చేపట్టి, తప్పు రుజువైతే సర్వీస్ నిబంధనల ప్రకారం కఠినమైన శిక్ష విధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీ ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సేలెంద్ర కొమురయ్య యాదవ్, మహిళా నాయకురాలు సిరవేణి స్వప్న, బొంకూరి సుభాష్, దేవానంది లక్ష్మయ్య, సీహెచ్. హనుమాన్లు, కలువల రవీందర్, కలువల తిరుపతి, పొన్నాల ప్రవీణ్, నెత్తెట్ల రాజ్‌కుమార్, భూమయ్య, పోసాని కిట్టు తదితరులు పాల్గొన్నారు.

హరిపురం, గోపరపల్లిలో పనులను పరిశీలించిన డిఆర్డిఓ

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని హరిపురం, గోపరపల్లి గ్రామాల్లో డిఆర్డిఓ కాలిందిని బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వివిజిఆర్ ఏఎంజి



కింద నిర్మిస్తున్న ఫారం పాండ్ పనులతో పాటు నర్సరీ, ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, అమలు తీరుపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, సూపరింటెండెంట్, ఏపీవో, టిఏలు, గోపరపల్లి సర్పంచ్ ఎం.రవి, వార్డు మెంబర్ అజయ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మరణ ధృవీకరణ పత్రం అందజేసిన సర్పంచ్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అల్లం దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం సర్పంచ్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా మృతుని తల్లిదండ్రులు సత్తయ్య, రజిత, సోదరులు చందు, సందీప్ మాట్లాడుతూ తమ కుటుంబం విషాదంలో ఉన్న సమయంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, పాలకవర్గ సభ్యులతో కలిసి తమను పరామర్శించడమే కాకుండా స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రాన్ని అందజేయడం ఎంతో సంతోషంగా, ఆత్మీయంగా అనిపించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, వార్డు సభ్యులు దూలం సదానందం, అల్లం సతీష్, రామినేని రాయమల్లు, రాజీరు, మృతుని బంధువులు పాల్గొన్నారు.

పనులు పెండింగ్.. గడువు విధించిన కలెక్టర్!

పాఠశాలల్లో పునరుద్ధరణ పనులకు 15 రోజుల డెడ్‌లైన్ కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లకు నెలరోజుల గడువు ఎన్‌సీడీ స్క్రీనింగ్ తక్కువగా ఉండటంపై ఆరా లక్ష్మీపురం-వీర్లపల్లి రహదారికి మూడు నెలల గడువు

గోదావరిఖని ,ప్రభాతవార్త:





పాఠశాలల్లో పనులు పెండింగ్‌లో ఉండటం.. మోలిక వసతుల కల్పనలో జాప్యం.. ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ స్క్రీనింగ్ తక్కువగా ఉండటం.. రహదారి పనులు నెమ్మదిగా సాగుతుండటంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారుల పనితీరును సమీక్షించి.. ఇకపై జాప్యానికి తావులేకుండా పనులకు స్పష్టమైన గడువులు విధించారు.బుధవారం రామగుండం ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్ పలు ప్రభుత్వ పాఠశాలలు, అల్లూరు యూపీహెచ్‌సీ, లక్ష్మీపురం-వీర్లపల్లి రహదారి పనులను పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన అనంతరం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాలల్లో పనులు.. 15 రోజుల గడువు

రామగుండం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. భవనాల పరిస్థితి, మరమ్మతులు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్లు, ఇతర మోలిక వసతులపై ఆరా తీశారు. పునరుద్ధరణ పనులు పెండింగ్‌లో ఉండటంపై వివరాలు తెలుసుకున్నారు.పెండింగ్‌లో ఉన్న పునరుద్ధరణ పనులన్నింటినీ 15 రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కిచెన్ షెడ్లు, మరమ్మతులు, మరుగుదొడ్ల పనులను నెలరోజుల్లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యార్థుల వసతులకు సంబంధించిన పనుల్లో జాప్యం చేయొద్దని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.గోదావరిఖని ఉర్దూ మాధ్యమ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీప్రైమరీ తరగతి గదిని కలెక్టర్ ప్రారంభించారు.

ఎన్‌సీడీ పరీక్షలు ఎందుకు తక్కువ?

అల్లూరు యూపీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపీ సేవలు, వైద్యుల హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలతో పాటు అసాంక్రమిక వ్యాధుల గుర్తింపు కోసం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ స్క్రీనింగ్‌పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్‌సీడీ స్క్రీనింగ్ తక్కువగా ఉండటాన్ని గుర్తించిన కలెక్టర్.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్క్రీనింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓపీ సేవలను మెరుగుపరచాలని సూచించారు. వైద్యులు నిర్దేశిత సమయానికి విధులకు హాజరై రోగులకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

రహదారి పనులకు మూడు నెలలు

లక్ష్మీపురం-వీర్లపల్లి మధ్య కొనసాగుతున్న రహదారి అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరిస్తున్న పనుల పురోగతిని తెలుసుకున్నారు. పనులు వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ మూడు నెలల్లోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు గడువు విధించారు.రహదారి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనులు పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఆదేశాలు అమలవుతాయా?

కలెక్టర్ పర్యటనలో పాఠశాలలు, వైద్య కేంద్రం, రహదారి పనులపై స్పష్టమైన గడువులు విధించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పనులు నిర్దేశించిన గడువులో పూర్తవుతాయా? క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షణను పెంచుతారా? అన్నది చూడాల్సి ఉంది. నిర్దేశిత గడువుల్లో పనులు పూర్తయ్యేలా సంబంధిత శాఖలు బాధ్యత తీసుకోవాల్సి ఉంది.పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్‌కుమార్, డీఈ మారుతి, ఏఈ నరేష్, యూపీహెచ్‌సీ వైద్యురాలు దివేన, ఆర్‌అండ్‌బీ ఏఈ జావిద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓదెలలో దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు

ఓదెల,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను ఓదెల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ దుగ్యాల ప్రదీప్ కుమార్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఓదెల మండల ప్రజల తరఫున ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తీర్థాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేరుకు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, మేకల రవి, శాతర్ల కుమార్, తిరుపతి, రామినేని శివ, కృష్ణ, శివప్రసాద్, అనిల్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి పంట సాగులో రైతులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



వరి పంట సాగులో యాజమాన్య పద్ధతులు మెలకువలు గురించి రైతులకు మండల శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర అవగాహన కల్పించారు పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అక్కల బాపు పొలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వరి పంట సాగులో మెలకువలు , యాజమాన్య పద్ధతలు, సీజనల్ గా వచ్చే రోగాలు, పురుగులు వాటి నివారణ పద్ధతులు రైతులకు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బంగారి రమేష్, ఇప్పలపల్లి సర్పంచ్ వ్యవసాయ మార్కెట్ వైస్ ఛైర్మన్ రాజమల్లు మండల వ్యవసాయ అధికారి సంధ్య ఏఈవోలు ఈశ్వర్ రెడ్డి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, స్పందన , రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

పోటీ పరీక్షలకు క్రమశిక్షణే బలం

గోదావరిఖని,ప్రభాతవార్త: పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర కృషి, క్రమశిక్షణ ఎంతో అవసరమని రామగుండం ఏసీపీ రమేష్ అన్నారు. శారదానగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం యూపీఎస్సీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏసీపీ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని విజయాలు సాధించేందుకు నిరంతరం శ్రమించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండటంతోపాటు కళాశాలలో అధ్యాపకులు అందించే సూచనలు పాటించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు. యూపీఎస్సీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి, ప్రణాళికాబద్ధమైన చదువు ద్వారా విజయాన్ని ఎలా సాధించాలి, సివిల్ సర్వీసుల్లో చేరి సమాజానికి ఏ విధంగా సేవ చేయవచ్చనే అంశాలను వనరుల వ్యక్తి అక్బరుద్దీన్ విద్యార్థులకు వివరించారు. పరీక్ష విధానం, సన్నద్ధతకు అవసరమైన అంశాలపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జైకిషన్ ఓజా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ అదనపు సీఈవో మిట్టపల్లి రాజేందర్ మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకుడు నరహరి ఐఏఎస్ జీవిత ప్రస్థానాన్ని విద్యార్థులకు వివరిస్తూ వారిలో స్ఫూర్తి నింపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యుడు మహేశ్, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యఅతిథి, ఇతర అతిథులను నిర్వాహకులు సన్మానించారు. డాక్టర్ జి.సుబ్బారావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

పచ్చదనం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

– ఈఎస్ఐ శ్రీరామ్ డెబ్భై ఐదవ వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన అధికారులు,ప్రజలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలకేంద్రంలో బుధవారం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డెబ్భై ఐదవ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ శ్రీరామ్,అటవీ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది,స్థానిక ప్రజలు,గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మొక్కలను నాటి వాటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.పెరుగుతున్న కాలుష్యం,వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ శ్రీరామ్ మాట్లాడుతూ పచ్చదనం,పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.కేవలం మొక్కలు నాటడమే కాకుండా అవి పెద్ద వృక్షాలుగా ఎదిగే వరకు వాటి సంరక్షణ బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.వృక్ష సంపద పెంపొందించడం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడంతో పాటు వర్షపాతం పెరగడం,భూగర్భ జలాలు పెంపొందడం,కాలుష్యాన్ని తగ్గించడం వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.ప్రతి ఇల్లు,ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడేలా ప్రజలు ముందుకు రావాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం,అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలని,యువత ప్రత్యేకంగా ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సందీప్,కానిస్టేబుల్స్ వెంకటేష్, ప్రశాంత్, శిరీష,అమరగాని చంద్రయ్య,బ్నోగాని రమేష్,అమరగాని పర్శ రాములు,కొమురయ్య,చంద్రిమోళి, ధర్మయ్య,మల్లేష్,తిరుపతి,భూసారపు మహేందర్,మడక పర్శ రాములు.స్థానిక ప్రజలు,గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు.అనంతరం నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనం పెంపునకు కృషి చేస్తామని తెలిపారు.

వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు

పాలనలో సంక్షేమం, సాగునీటికి ప్రాధాన్యమిచ్చారన్న ఎమ్మెల్యే ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ సేవలను ప్రస్తావన

వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కోరిన రాజ్‌ఠాకూర్

గోదావరిఖని,ప్రభాత వార్త:. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పించారు. ఎన్ఎస్‌యూఐ నాయకుడు మెంటం ఉదయ్‌రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజా సంక్షేమం, రైతులు, విద్యార్థులకు సంబంధించిన పలు కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేదలు, విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించారని తెలిపారు. ఆయన పాలనను ప్రతిపక్ష నాయకులు సైతం ప్రశంసించిన సందర్భాలున్నాయని అన్నారు.రామగుండం పట్టణంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకోసం అనువైన ఖాళీ స్థలాన్ని చూపించాలని నగర మేయర్ మహంకాళి స్వామిని కోరారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పొరేటర్లు, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రసాదాచార్యులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి..

కూతురికి లక్ష రూపాయల ఆర్థిక సహాయ అందజేత..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేద పండితులు సముద్రాల ప్రసాదాచార్యులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం దశదిన కర్మకు హాజరైన హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, జిల్లా కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్‌లు విలాసాగర్ గ్రామంలో ప్రసాదాచార్యుల కుటుంబ సభ్యులను కలిసి ఓదర్చారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రసాదాచార్యులు హైందవ సాంప్రదాయాన్ని దశదిశలా వెలిగింపజేసారని, ఆయన జగమెరిగిన బ్రాహ్మణుడని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కొనియాడారు. జమ్మికుంట పట్టణంలో ఆయన చేతుల మీదుగా అనేక సంవత్సరాలుగా లక్ష్మి గణపతి శిరిడి సాయిబాబా ఆలయం, అతిపెద్ద పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, నిత్యం భక్తులతో కిటకిటలాడుతున్నాయని ఆయన చేసిన సేవలు ప్రజల్లో ఆయనకు ఉన్న మంచితనం చిరస్మరణీయమన్నారు. గొప్ప వాక్ చాతుర్యం కల్గిన ప్రసాదాచార్యులు తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో స్ఫూర్తినిచ్చారని ఆయన అన్నారు. ఆయన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామన్నారు. ఆయన ఏకైక కుమార్తెకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శ్రీధర్, రాచమల్ల వంశీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు.. యోగా మ్యాట్లు

ఎన్టీపీసీ యాజమాన్యానికి పాఠశాల కృతజ్ఞతలు



గోదావరిఖని ,ప్రభాతవార్త:విద్యార్థినుల విద్యతో పాటు ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, సమగ్ర అభివృద్ధికి తోడ్పడేలా ఎన్టీపీసీ రామగుండం సీఎస్ఆర్ ఆధ్వర్యంలో 19 సైకిళ్లు, 30 యోగా మ్యాట్లను పంపిణీ చేశారు. ఎఫ్‌సీఐ రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కార్యక్రమం నిర్వహించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు, నగర మేయర్ మహంకాళి స్వామి సూచనతో ఈ కార్యక్రమం చేపట్టారు.21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, పాలకుర్తి మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.విమల ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లు, యోగా మ్యాట్లను అందజేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థినులకు సైకిళ్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, రాకపోకల ఇబ్బందులు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని వారు పేర్కొన్నారు.విద్యార్థినుల రోజువారీ శారీరక దారుఢ్యానికి యోగా దోహదపడుతుందని, యోగా మ్యాట్లతో పాఠశాలలో సాధనకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని పేర్కొన్నారు.విద్యార్థినుల విద్య, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, సమగ్ర అభివృద్ధికి సీఎస్ఆర్ ద్వారా సహకారం అందించిన ఎన్టీపీసీ రామగుండం యాజమాన్యానికి, సీఎస్ఆర్ విభాగానికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, సమాజం కలిసి విద్యార్థుల అభ్యున్నతికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తిని, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం..

గౌరాపూర్, నర్సింహులపల్లిలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై గ్రామసభలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించేందుకు కొడిమ్యాల మండలంలోని గౌరాపూర్, నర్సింహులపల్లి గ్రామాల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశాలకు ఎంపీడీవో హాజరై 2026-27 సంవత్సరానికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి, విపత్తుల నిర్వహణ తదితర అంశాలకు సంబంధించి 318 రకాల పనులను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల వాస్తవ అవసరాలు, ప్రజల ప్రాధాన్యతలు, అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని పనులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో 100 మందికి తగ్గకుండా ఉపాధి కూలీలు పనులకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ పాలకవర్గానికి సూచించారు. మొదటి గ్రామసభలో గుర్తించిన పనులను రెండో గ్రామసభలో చర్చించి, ప్రజల ఆమోదం పొందిన అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి పంపించాలని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు, పాలకవర్గ సభ్యులు గ్రామాల అవసరాలను ప్రజల ముందుంచి అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామసభల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలి

రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షెడ్మాకి ఆనంద్ రావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:కాంగ్రెస్ పార్టీ గ్రామ జిల్లా రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయాలని రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షెడ్మాకి ఆనంద్ రావు పేర్కొన్నారు.రాష్ట్ర ఏఐసీసీ పిలుపు మేరకు,తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ గిరిజన విభాగం అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు జగిత్యాలలో గిరిజన విభాగ ముఖ్య సమావేశం నిర్వహించారు.జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజేంగి నందయ్య,గిరిజన విభాగం అధ్యక్షులు లావుడ్యా సురేందర్ నాయక్ ఉమ్మడి నాయకత్వంలో ఈ సమావేశాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షెడ్మాకి ఆనంద్ రావు పరిశీలకుడిగా విచ్చేశారు.ఈ సందర్భంగా పరిశీలకులు ఆనంద్ రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆదివాసీ గిరిజన సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు,గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలంలోని లచ్చా నాయక్ తండా గ్రామంలో బుధవారం అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. మొత్తం రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు.ముందుగా రూ.20 లక్షల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి భూమిపూజ చేశారు. అలాగే రూ.20 లక్షల నిధులతో గ్రామంలో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హత ఉన్న నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో 10 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు.కరువు రావాలని కొందరు కోరుకున్నప్పటికీ జగిత్యాల జిల్లాలో అత్యధిక వర్షాలు కురిశాయని, చెడు కోరినా మంచి జరుగుతుందని వ్యాఖ్యానించారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను అమలు చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి మదన్ మోహన్, డీఎల్పీఓ విమల, ఎంపీడీఓ నీరజ, తహసీల్దార్ వాహిదోద్దీన్, ఎంపీవో సలీం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్, సర్పంచ్ గడ్డం గంగారాం, ఉప సర్పంచ్ బోడుగం రజిత, సర్పంచ్‌లు మహేష్, శేఖర్, రాజు, చెకుట శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సుధాకర్ రావు, బాలె సత్యనారాయణ, రమేష్, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.